
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ తెలుగు రాష్ట్రాలలో వెలువడుతున్న తొలి తెలంగాణ దినపత్రిక

APTEL/2011/39851


# సామాజిక తెలంగాణ

జాతీయ దినపత్రిక

epaper.samajikatelangana.in



Published from Hyderabad | సంపుటి: 14 | సంచిక: 266 | ఆదివారం 31-05-2026 | ఎడిటర్: పి.వెంకటరమణ | పేజీలు: 12 | వెల రూ. 5/-



## ఆడబిడ్డల ముఖంలో ఆనందం... ప్రతి ఇంటా కళ్యాణ వైభోగం...

- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

-కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ...

ఇబ్రహీంపట్నం/సామాజిక తెలంగాణ న్యూస్/మే 30 కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు కేవలం ఆర్థిక సాయం మాత్రమే కాదని... ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని పెంచే గొప్ప కార్యక్రమంగా ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి అభివర్ణించారు. మంచాల మండలానికి చెందిన 53మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఇబ్రహీంపట్నంలోని క్యాంపు కార్యాలయంలో ఆయన అందజేశారు. ఆడబిడ్డల వివాహం కష్టాలతో జరగకుండా, ఆనందోత్సాహాల నడుమ జరగాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని ఎమ్మెల్యే చెప్పారు

## మోటర్లకు మీటర్లు పెడితే ఎన్నికల్లో

# పోటీచేయను

### ఉచిత విద్యుత్ ఆపేసినా రాజకీయాల నుంచి తప్పుకుంటా

- లేకుంటే బిఆర్ఎస్ రాజకీయాల నుంచి తప్పుకుంటుందా
- రైతుల ముసుగులో లబ్ధికి కేసీఆర్ రాజకీయ ఎత్తుగడలు
- ధాన్యం కొరుగోళ్లలో కేంద్రం తీరు దుర్మార్గం
- కొనకపోతే బిజెపి ఎంపిల ఇళ్లముందు ధాన్యం పోస్తాం
- హరీష్ రావు భవిష్యత్తు ఆయన చేతుల్లోనే లేదు
- మహేశ్ గౌడ్‌ది నాది విన్నింగ్ కాంబినేషన్
- మీడియా చిట్‌చాట్‌లో సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్, సామాజిక తెలంగాణ /మే 30, : తెలంగాణలో వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ నిలిపివేసినా, మోటార్లకు మిటర్లు పెట్టినా తాము ఎన్నికల్లో పోటీ చేయబోమని, ఈ సవాల్‌కు బీఆర్ఎస్ సిద్ధమా అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. శనివారం ఆయన మీడియాతో చిట్ చాట్ చేస్తూ.. రాజకీయ లబ్ది కోసమే కేసీఆర్ రైతుల ముసుగులో లైఫ్ లైన్ కోసం ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. దేశంలోనే తొలిసారిగా రైతుల కోసం ప్రత్యేకంగా 'రైతు డిస్కం' ఏర్పాటు చేశామని, దీనివల్ల ప్రభుత్వానికి తక్కువ ధరకే విద్యుత్ కొనుగోలు చేసే వెసులుబాటుతో పాటు జవాబుదారీతనం పెరుగుతుందని స్పష్టం చేశారు. భారత రాష్ట్ర సమితికి సీఎం

-మిగతా 2 లో




## బలహీన బాల భారతం!

- జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే-6 గణాంకాలు వెల్లడి
- ఇప్పటికీ 31.8 శాతం పిల్లల్లో పోషకాహార లోపం
- 40 శాతం పెద్దల్లో ఊబకాయం, మధుమేహం

న్యూఢిల్లీ

భారతదేశం పోషకాహార లోపంలో ఏ స్థాయిలో ఉన్నదో జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే-6 కండ్ల ముందుంచింది. డబుల్ ఇంజిన్ సర్కార్ అని, డిజిటల్ ఇండియా అంటూ గొప్పలు చెప్పుకుంటున్న మోదీ ప్రభుత్వమే దేశంలో ఇంకా 31.8 శాతం మంది పిల్లలు పోషకాహార లోపంతో బాధ పడుతున్నారని అధికారికంగా తెలిపింది. శు క్రవారం జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే-6 విడుదల చేసిన నివేదిక ఈ విషయాన్ని వెల్లడించింది.

-మిగతా 2 లో




## ఒక కుటుంబానికి ఒకే గ్యాస్ కనెక్షన్..

- జూన్ 1 నుంచి కొత్త నిబంధనలు అమలు
- బహుళ కనెక్షన్లు కలిగి ఉండటం చట్ట విరుద్ధం
- అదనపు సిలిండర్లను అప్పగించాల్సిందే
- ఒకటి కన్నా ఎక్కువ గ్యాస్ కనెక్షన్లు ఉన్న కుటుంబాలకు కేంద్రం షాక్

న్యూఢిల్లీ

ఒకే ఇంటిలో ఒకటి కన్నా ఎక్కువ గ్యాస్ కనెక్షన్లు ఉన్న కుటుంబాలకు కేంద్రం షాకిచ్చింది. పశ్చిమాసియా యుద్ధ సంక్షోభం, హొర్ముజ్ జలసంధి వద్ద ఏర్పడిన ప్రతిష్ఠంభనతో ఎల్పీజీ దిగుమతి గణనీయంగా తగ్గిపోయిన క్రమంలో గ్యాస్ వినియోగాన్ని నియంత్రించడానికి ఒక కుటుంబానికి ఒకటే గ్యాస్ కనెక్షన్ నిబంధన అమలుకు ఆదేశాలు జారీ చేసింది. ఈ నిబంధనలు జూన్ 1 నుంచి అమల్లోకి వస్తాయని ప్రకటించింది. ఒకే ఇంటిలో ఒకటి కన్నా ఎక్కువగా బహుళ గ్యాస్ కనెక్షన్లు ఉంటే అది చట్ట విరుద్ధమని పేర్కొన్నది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వ ఆయిల్ మార్కెటింగ్ సంస్థలైన ఇండియన్ ఆయిల్, హెచ్‌పీసీఎల్, భారత్ పెట్రోలియం గ్యాస్ వినియోగదారులను ఉద్దేశించి ఉమ్మడి ప్రకటన చేశాయి.నూతన నిబంధనలను అనుసరించి వినియోగదారులు

-మిగతా 2 లో

## హొర్ముజ్ నిర్వహణ హక్కు మాదే



- అమెరికాతో ఇంకా ఒప్పందమేదీ ఖరారు కాలేదు :ఇరాన్ వెల్లడి
- యూఎస్ అధ్యక్షుడి నోట నిజాల కన్నా అబద్ధాలే ఎక్కువ
- హొర్ముజ్ నిర్వహణ హక్కు మాదే !
- అమెరికాతో ఇంకా ఒప్పందమేదీ ఖరారు కాలేదు! : ఇరాన్ వెల్లడి
- యూఎస్ అధ్యక్షుడి నోట నిజాల కన్నా అబద్ధాలే ఎక్కువ

టెహ్రాన్/వాషింగ్టన్

హొర్ముజ్ జలసంధిని బేషరతుగా తెరిచేందుకు ఇరాన్ అంగీకరిం చిందంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రకటనను టెహ్రాన్ తోసి పుచ్చింది. తాను సమీక్షిస్తున్న ముసాయిదా ఒప్పందంలో అలాంటి అంశమేదీ లేదని స్పష్టం చేసింది. ట్రంప్ చెప్పే విషయాలలో కొన్ని వాస్తవాలు, మరికొన్ని అబద్ధాలు ఉన్నాయని తెలిపింది. ట్రంప్ వ్యాఖ్యలు 'కల్పిత విజయాన్ని చిత్రించేలా' ఉన్నాయని ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ) అనుబంధ ఫార్స్ న్యూస్ ఎద్దేవా చేసింది. నిర్ణయం ఏదీ తీసుకోనప్పటికీ ప్రతిపాదిత ఒప్పందం ఇరాన్ తుది అనుమతి కోసం ఎదురు చూస్తోందని విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ ఆ వార్తా సంస్థ తెలియజేసింది.

-మిగతా 2 లో

## బీఆర్ఎస్ నేత బాల్క సుమన్ అరెస్ట్

- సింగరేణిపై.. అనుచిత వ్యాఖ్యలు
- తెలంగాణ భవన్ వద్ద హైటెన్షన్
- పోలీసులను అడ్డుకున్న బీఆర్ఎస్ కార్యకర్తలు




# సీఎం రేవంత్.. జిల్లాల టూర్

### జూన్ 1 నుంచి 5వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్త పర్యటనలు



- ఒకటో తేదీన అదిలాబాద్‌లో ఇందిరమ్మ ఇళ్లకు శ్రీకారం
- 3న కోహెడలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌కు భూమి పూజ
- 4న నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పనులు పరిశీలన
- 5న హైదరాబాద్‌లో మహిళా సంఘాలకు బస్సులు పంపిణీ

హైదరాబాద్, సామాజిక తెలంగాణ /మే 30, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జూన్ 1వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా పలు కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. అలాగే బహిరంగ సభలు నిర్వహించనున్నారు. ఈ మేరకు జూన్ 1న అదిలాబాద్‌కు సీఎం రేవంత్ రెడ్డి రానున్నారు. రెండో విడత ఇందిరమ్మ ఇళ్లకు శ్రీకారం చుట్టనున్నారు. అనంతరం బహిరంగ సభలో ప్రసంగించనున్నారు. 3న రంగారెడ్డి జిల్లా కోహెడలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటించనున్నారు.

-మిగతా 2 లో

## కర్నాటక సీఎంగా డీకే శివకుమార్

- ప్రకటించిన కేపీసీసీ
- జూన్ 3న ప్రమాణస్వీకారం



బెంగళూరు

కర్నా టక తదుపరి ముఖ్యమంత్రిగా డీకే శివకుమార్ పగ్గాలు చేపట్టనున్నారు. శనివారం సాయంత్రం బెంగళూరులో జరిగిన కాంగ్రెస్ శాసనసభాపక్ష సమావేశంలో సీఎల్పీ నేతగా డీకే శివకుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మాజీ సీఎం సిద్ధరామయ్య డీకే పేరును ప్రతిపాదించగా ఎమ్మెల్యేలంతా సమర్థించారు. దీంతో కర్ణాటక కాంగ్రెస్

-మిగతా 2 లో



## దేశానికి "ధర్మ హింస" అవసరమే..

- దేశం, సమాజానికి ముప్పుగా మారితే హింస అవసరం
- యూపీ సీఎం యోగి సంచలన వ్యాఖ్యలు
- ధర్మరక్షణ కోసం బలప్రయోగం సమర్థనీయం
- అందుకోసమే బలమైన దేశాలతోనే ప్రపంచం స్నేహం

లక్నో:

ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ దేశ భద్రత, అహింస, ధర్మరక్షణ అంశాలపై చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి. భారతీయ సంస్కృతి, ఆధ్యాత్మికతలో అహింసకు అత్యున్నత స్థానం ఉన్నప్పటికీ, దేశం లేదా సమాజం ప్రమాదంలో పడినప్పుడు కేవలం అహింసతోనే సమస్యలను పరిష్కరించడం సాధ్యం కాదని ఆయన అభిప్రాయపడ్డారు. ధర్మాన్ని కాపాడటానికి అవసరమైతే బలప్రయోగం కూడా సమర్థనీయమని ఆయన స్పష్టం చేశారు. యోగి ఆదిత్యనాథ్ మాట్లాడుతూ అహింస అనేది మానవాళికి పరమ ధర్మమని పేర్కొన్నారు. శాంతి, సహనం, పరస్పర గౌరవం వంటి విలువలు సమాజ నిర్మాణానికి ఎంతో అవసరమని అన్నారు. అయితే ఈ విలువలని దుర్వినియోగం చేస్తూ దేశ భద్రత లేద సమాజ శాంతి భంగం కలిగించే శక్తులను ఎదుర్కోవాల్సిన పరిస్థితి వచ్చినప్పుడు ప్రభుత్వం చేతులు ముడుచుకుని కూర్చోలేదని చెప్పారు. అలాంటి సందర్భాల్లో ధర్మాన్ని రక్షించడానికి కఠిన చర్యలు తీసుకోవడం అనివార్యమని పేర్కొన్నారు

-మిగతా 2 లో

## మహిళలు జెండర్ రిసోర్స్ సెంటర్ను ఆశ్రయించి సహాయం పొందవచ్చు

-డిఆర్డిఓ పిడి శేఖర్ రెడ్డి



దేవరకొండ/ సామాజిక తెలంగాణ /మే 30, దేవరకొండ పట్టణంలో ప్రజా పాలన ప్రగతి నివేదిక 99 రోజుల ప్రణాళిక లో శనివారము ముఖ్య అతిథిగా పాల్గొని మహిళ సమాఖ్య కార్యాలయంలో జెండర్ రిసోర్సె సెంటర్ను డిఆర్డిఏ పి డి శేఖర్ రెడ్డి అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఆర్డిఏ శేఖర్ రెడ్డి మాట్లాడారు. ప్రభుత్వం మహిళల సాధికారికతకు ఎంతో కృషి చేస్తుందని ఏ సమస్య వచ్చినా అండగా నిలిచేందుకు ప్రభుత్వం జెండర్ రిసోర్స్ సెంటర్లను చేపట్టి మహిళలను ఆదుకుంటుందని పిడి అన్నారు. సామాజిక మాధ్యమాలు సమాజంలో చోటు చేసుకుంటున్న పలులతో అతివాళ్ళు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కలత చెందడం మినహా ఎవరికి చెప్పుకోలేక వారిలో వారు కృంగిపోవడం మానసికంగా చెప్పుకోలేకపోతున్నారని, ఇలాంటి వారందరికీ జెండర్ రిసోర్స్ సెంటర్ ద్వారా మహిళలకు ప్రయోజనం చేకూరుతుందని, సమాజంలో స్త్రీలు ఎవరైనా సరే ఈ కేంద్రాన్ని ఆశ్రయించి సాయం పొందవచ్చునని అన్యాయానికి గురైన వారికి కౌన్సిలింగ్ ఇచ్చి సమస్యకు పరిష్కారం లభించే విధంగా జెండా రిసోర్స్ సెంటర్ ద్వారా సహాయ సహకారాలు అందిస్తుందని పీడీ అన్నారు. కుటుంబ సమస్యలు మహిళల హక్కులు లింగ వివక్ష గృహింస ఆరోగ్యం పోషకాహారం పై ఉచితంగా న్యాయ మానసిక సలహాలు అందించడమే కాకుండా బాధితులు నేరుగా వచ్చి సేవలు పొందవచ్చునని ఈ కేంద్ర ముఖ్య ఉద్దేశమని డిఆర్డిఏ పిడి శేఖర్ రెడ్డి అన్నారు. 72 స్వయం సహాయ సంఘాలకు బ్యాంకు లింకేజీ ద్వారా మంజూరైన చెక్కును అందజేశారు.

-మిగతా 2 లో



## పాలమూరు -రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ సహాపెండింగ్ ప్రాజెక్టు పనులు వేగవంతం

అజిలాపురం లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి శంకుస్థాపన

మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి సామాజిక తెలంగాణ /మే 30, పాలమూరు రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుతో పాటు అన్ని పెండింగ్ ప్రాజెక్టులు పనులు పూర్తి చేస్తామని నీటి పారుదల శాఖ,పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.శనివారం మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర మండలంలో 32.05 కోట్ల రూపాయలతో నిర్మాణం చేయనున్న అజిలాపూర్ లిఫ్ట్ ఇరిగేషన్ పథకానికి రాష్ట్ర పశు సంవర్ధక,మత్స్య,పాడి అభివృద్ధి,క్రీడలు,యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీ

-మిగతా 2 లో


# అధికారంలోకి రాగానే.. 111 జీవో ఎత్తివేస్తాం

మొదటి తరువాయి

తెలంగాణ హక్కులను తెలంగాణ రక్షణ సేన పరిరక్షిస్తుందన్నారు. ఈ ప్రాంతంలో చూస్తే ఎకరాకు వంద కోట్ల రూపాయలు పలుకుతున్న పరిస్థితి మనం చూస్తున్నామని, 120 గ్రామాలకు సంబంధించి 111 జీవోను అమలులో ఉండుడునా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. పిల్లల పెళ్లిళ్ల కోసం ఒక పావు ఎకరం అమ్ముకున్నా మంచి ధర వచ్చే పరిస్థితి లేదని తెలిపారు. గుంపు మేస్త్రీ నాకు రియల్ ఎస్టేట్ వ్యాపారమే బాగా తెలుసు అని గొప్పలు చెప్పుకుంటడు.. ఆ వ్యాపారాన్ని కూడా ఊడగొట్టిందని విమర్శించారు. ఎలాంటి గ్యారంటీ లేకుండా నిరుద్యోగులకు రూ. 2 లక్షల నుంచి రూ. 20 కోట్ల వరకు రుణాలు అందిస్తామని కవిత హామీ ఇచ్చారు.

# బలహీన బాల భారతం!

మొదటి తరువాయి




దేశవ్యాప్తంగా 715 జిల్లాల్లో 6.79 లక్షల కుటుంబాలపై ఈ సర్వే నిర్వహించారు.

**పోషకాహార లోపం పెద్ద సవాల్..**

సర్వే ప్రకారం ఐదేళ్లలోపు ఉన్న 29.3 శాతం మంది పిల్లలు ఉండాల్సిన ఎత్తు కంటే తక్కువ ఉంటున్నారు. అంటే ప్రతి 10 మందిలో ముగ్గురు ఎత్తు సమస్యతో, 5.2 శాతం మంది శారీరక బలహీనతతో బాధపడుతున్నారు. అలాగే నవజాత శిశువులకు సగం మంది తల్లులు మాత్రమే పుట్టిన గంట లోపు పాలు పడుతున్నారు. పైగా 40.5 శాతం మంది పిల్లలకు తల్లిపాలతో అందాల్సిన సమతుల్య ఆహారం అందట్లేదు. వీటి కారణంగా పిల్లలు బలహీనంగా, ఎత్తు, బరువు తక్కువగా ఉంటున్నారు. పుట్టిన పిల్లల్లో ఇంకా 13 శాతం మందికి సరైన టీకాలే అందట్లేదు. మీజిల్స్ రెండో డోస్ టీకా కేవలం 71.8 మందికే అందుతున్నది.

ఈ సర్వేలో ప్రతి పది మందిలో నలుగురు అధిక బరువుతో బాధ పడుతున్నారు. సుమారు 40 శాతం పెద్ద వయసు పురుషులు, మహిళలు అధిక బరువు, ఊబకాయంతో ఉన్నారు. 18 శాతం మంది మహిళలు, 20 శాతం మంది పురుషులు ప్రస్తుతం షుగర్ వ్యాధితో బాధ పడుతున్నారు. కుటుంబాలకు అందే బీమా కవరేజీ మాత్రం 41% నుంచి 60.2% కి పెరిగింది. 90 శాతం ప్రసవాలు దవాఖానల్లో జరుగుతుంటే ఇంకా 10 శాతం బయటి ప్రాంతాల్లోనే జరగడం గమనార్హం.

## ఒక కుటుంబానికి ఒకే గ్యాస్ కనెక్షన్..

తమ వద్ద అదనంగా ఉన్న గ్యాస్ సిలిండర్లను వెంటనే అప్పగించాలని విజ్ఞప్తి చేశాయి. ఒక వంట గదితో ఉండే ఒక కుటుంబం (భర్త, భార్య, పెళ్లయిన పిల్లలు, తల్లిదండ్రులు)కు ఒక్క ఎల్పీజీ కనెక్షన్‌ను మాత్రమే అనుమతిస్తారు. అంతే కాకుండా అదనపు సిలిండర్లను కనుక కంపెనీలకు అప్పగించకపోతే వారి అసలు కనెక్షన్‌కు కూడా గ్యాస్ సరఫరా నిలిపివేస్తారు. సిలిండర్లను అప్పగించిన తర్వాతే సరఫరాను పునరుద్ధరిస్తారు. అయితే అదనపు సిలిండర్‌ను తిరిగి అప్పగించిన తర్వాత వినియోగదారులు ఒక బ్యాకప్ సిలిండర్ కోసం డబుల్ బాటిల్ కనెక్షన్‌గా మార్చుకోవడాన్ని ఎంచుకోవచ్చు. ఒక వేళ వినియోగదారులు పీఎన్‌జీ కనెక్షన్‌ను కనుక పొందదలిస్తే తమ ఎల్పీజీ కనెక్షన్‌ను 30 రోజుల్లోగా అప్పగించాలి. ప్రత్యామ్నాయంగా వారు బదిలీ వోచర్‌ను అభ్యర్థించ వచ్చు. దీని ద్వారా పీఎన్‌జీ అందుబాటులో లేని ప్రాంతంలో ఎల్పీజీ కనెక్షన్‌ను తిరిగి క్రియాశీలం చేయడం సాధ్యమవుతుంది. గ్యాస్ వినియోగాన్ని నియంత్రించడానికి, దుర్వినియోగాన్ని అరికట్టడానికి ఈ చర్యలు తీసుకుంటున్నట్టు కేంద్రం ప్రకటించింది.

## హోర్ముజ్ నిర్వహణ హక్కు మాదే

మొదటి తరువాయి

**ట్రంప్ ఏమన్నారంటే...**

పశ్చిమాసియా ఘర్షణపై శ్వేతసౌధంలో జరిగిన కీలక సమావేశానికి హాజరయ్యే ముందు ట్రంప్ మాట్లాడుతూ హోర్ముజ్‌లో నౌకల రాకపోకలపై విధించిన ఆంక్షలు తొలగిపోయాయని చెప్పారు. ఆ జలసంధిలో సముద్ర రవాణా సాధారణ స్థితికి చేరుతోందని తెలిపారు. 'హోర్ముజ్‌లో మిగిలిపోయిన మందుపాతరలను తక్షణమే ఇరాన్ తొలగిస్తుంది. అవి అక్కడ పెద్దగా లేకపోవచ్చు. మా అసాధారణ నౌకా దిగ్బంధనం కారణంగా జలసంధిలో చిక్కుకుపోయిన నౌకలు స్వదేశాలకు తరలిపోతున్నాయి. మీ కుటుంబసభ్యులకు నా తరఫున...మీ అభిమాన అధ్యక్షుడి తరఫున హలో చెప్పండి' అంటూ తన సామాజిక మాధ్యమ వేదిక ట్రూత్ సోషల్‌లో ఆయన రాశారు. తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకూ హోర్ముజ్‌లో నౌకల నుంచి ఇరాన్ ఎలాంటి రుసుము వసూలు చేయదని అన్నారు. అంతగా ప్రాధాన్యత లేని మిగిలిన అంశాలపై ఇరాన్‌తో అంగీకారం కుదిరిందని తెలిపారు.

ఇరాన్ ఏమంది?

ట్రంప్ వ్యాఖ్యలను ఇరాన్ మీడియా తోసిపుచ్చింది. హోర్ముజ్‌ను తిరిగి తెరిచే విషయంపై చేసుకునే ఒప్పందంలో నౌకల పర్యవేక్షణ'తనిఖీ, సేవల నిబంధనలు, భద్రతా చర్యలు విధిగా ఉంటాయని స్పష్టం చేసింది. రుసుములు, షరతులు లేకుండా హోర్ముజ్‌ను తిరిగి తెరిచేందుకు ఇరాన్ అంగీకరించిందన్న వార్తలను ఖండిస్తూ ముసాయిదాలో అలాంటి క్లాజు ఏదీ లేదని తెలిపింది. ఇరాన్ నౌకల దిగ్బంధాన్ని ఎత్తివేస్తేనే హోర్ముజ్‌ను టెహ్రాన్ తిరిగి తెరుస్తుందని మీడియా కథనాలు చెబుతున్నాయి. ఇరాన్ తన వద్ద ఉన్న అణు పదార్థాలను ధ్వంసం చేస్తుందంటూ ట్రంప్ చేస్తున్న వాదనలో నిజం లేదని కూడా ఫార్స్ న్యూస్ చెప్పింది. చర్చల దశలో ఉన్న అవగాహనా పత్రంలో అలాంటి అంశమే లేదని తెలిపింది. విదేశాలలో స్తంభింపజేసిన 12 బిలియన్ డాలర్ల ఇరాన్ ఆస్తులను తక్షణమే విడుదల చేయాలన్న డిమాండ్ ముసాయిదాలో కీలక భాగంగా ఉన్నదని టెహ్రాన్ అధికారులను ఉటంకిస్తూ ఆ వార్తా సంస్థ పేర్కొంది. నిధులను విడుదల చేయని పక్షంలో చర్చల తదుపరి దశకు ఇరాన్ కదలబోదని స్పష్టం చేసింది. హెజ్బొల్లాలు కోరుతున్న విధంగా లెబనాన్‌లో కూడా పూర్తిగా కాల్పుల విరమణను పాటించాలన్న డిమాండ్ కూడా చర్చలలో ఉన్నదని తెలిపింది.

## పాలమూరు -రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ సహాపెండింగ్ ప్రాజెక్టు పనులు వేగవంతం

మొదటి తరువాయి

హరి,రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్ష?్నలు జి.చిన్నారెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. అజిలాపురం లిఫ్ట్ ఇరిగేషన్ పనులు శంకుస్థాపన చేయడం సంతోషంగా ఉందని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు.. ఈ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ వల్ల అజిలా పురం,గద్దె గూడెం, వెంకటాయ పల్లి గ్రామాలకు 1400 ఎకరాల ఆయకట్టుకు కోయిల్ సాగర్ నుండి సాగు నీరు అందుతుందన్నారు. అదేవిధంగా కల్వకుర్తి, నెట్టెంపాడు,భీమా,తదితర ప్రాజెక్టులను గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని తెలిపారు. వాటి పనులను కూడా పూర్తి చేస్తామన్నారు.. పాలమూరు రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ పనులు 90 శాతం పూర్తి చేశామని గత పాలకులు చెప్పటం అబద్ధం అన్నారు.

# మోటర్లకు మీటర్లు పెడితే ఎన్నికల్లో పోటీచేయను

మొదటి తరువాయి



రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. మోటార్లకు మిటర్లు పెడితే, రైతులకు ఉచిత విద్యుత్ నిలిపివేస్తే.. తాము ఎన్నికల్లో పోటీ చేయబోమన్నారు. తాము ఉచిత విద్యుత్ కొనసాగిస్తే.. బీఆర్‌ఎస్ ఎన్నికలకు దూరంగా ఉంటుందా అని సిఎం రేవంత్ సవాల్ విసిరారు. రైతుల ముసుగులో కేసీఆర్ రాజకీయ లబ్ధికి యత్నిస్తున్నారని ఆరోపించారు. అన్నదాతలకు 24 గంటల ఉచిత విద్యుత్ అందించేందుకే రైతు డిస్కం ఏర్పాటు చేస్తున్నాం. ఉచితంగా అందిస్తున్న విద్యుత్ వినియోగాన్ని దీనికి కనెక్ట్ చేస్తున్నాం. రైతు డిస్కంతో జవాబుదారీతనం పెరుగుతుందన్నారు. వ్యవసాయ మోటర్లకు మిటర్లు పెట్టాలని ప్రధాని మోడీ ఎప్పుడూ చెప్పలేదన్నారు. ఇది చెప్పకున్నా బిఆర్‌ఎస్ తన రాజకీయ లబ్ది కోసం పదేపదే దీనిని వాడుకుందని ఆరోపించారు. ఎపిలో కూడా జగన్ స్మార్ట్ మిటర్లు పెడతానని ఎప్పుడూ చెప్పలేదన్నారు. ఇకపోతే మేం ఏడాదికి రూ.70 వేల కోట్లు అప్పు చేస్తే.. రూ.95 వేల కోట్ల అప్పు తీరుస్తున్నాం. మేం తీరుస్తున్న అప్పుల గురించి హరీశ్‌రావు చెప్పడం లేదు. రూ.54 వేల కోట్లు అప్పులు తీసుకుంటామని ముందే చెప్పాం. ఎఫ్‌ఆర్‌బీఎం పరిధి దాటి అప్పులు చేయడానికి అనుమతి లేదన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించి వదిలేసిందే తప్ప ఒక్క గింజ కూడా కొనడం లేదని మండిపడ్డారు. రాష్ట్రంలో వరి, జొన్న, మొక్కజొన్న పంటలను తమ ప్రభుత్వమే పూర్తిస్థాయిలో కొనుగోలు చేస్తోందని, ఇప్పటివరకు 62 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించామని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. తడిచిన ధాన్యానికి సైతం మద్దతు ధర కల్పిస్తున్నామని, సన్న వడ్లకు బోనస్ ఇస్తామని భరోసా ఇచ్చారు. బీజేపీ నేతలు ఢిల్లీకి బస్సులు వేసుకుని వెళ్లి ధాన్యం కొనుగోలుకు ఒత్తిడి తేవలన్నారు. లేకుంటే తాము వారి ఇళ్ల ముందుకే ట్రాక్టర్లతో వడ్లు తెచ్చి పోస్తామని ఆయన హెచ్చరించారు. అంతర్రాష్ట్ర జల వివాదాలపై ప్రధాని మోదీ మాటలు చెబుతున్నా, తుమ్మిడిహట్టి కోసం మహారాష్ట్ర సీఎం అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదని ఆక్షేపించారు. కేంద్రంలోని భాజపా సర్కారు వడ్లు సరిగ్గా కొనుగోలు చేయడం లేదు. రాష్ట్రంలో 32 శాతం ధాన్యం మాత్రమే కొంటోంది. ధృాన్యం కొనకపోతే భాజపా నేతల ఇళ్ల ముందు ధాన్యం పోస్తాం. అంతర్రాష్ట్ర జలవివాదాలను సహకార ధోరణితో పరిష్కరించుకోవాలని ప్రధాని మోదీ చెబుతున్నారు. ప్రాణహిత ప్రాజెక్టుపై మహారాష్ట్ర సీఎంతో చర్చలకు ప్రయత్నిస్తున్నాం. ఆయన ఎందుకు అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదన్నారు. హరీష్ రావు ఇదులకుంట చెరువు అక్రమాలపై ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. ఎన్టీఆర్ విగ్రహం చుట్టూ ప్రాంతీయ, కుల వివాదాలు చేయడం బుద్ధిలేనితనమని, తన దృష్టి అంతా అభివృద్ధి పైనే ఉందని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కేసీఆర్ మీద ఒట్టేసి.. బీఆర్ఎస్‌లోనే ఉంటానని హరీశ్‌రావు చెప్పాలన్నారు. గతంలోనూ హరీశ్‌రావు.. వైఎస్సార్ దగ్గరికి వెళ్లారు. ఆయన ఎవరెవరితో మాట్లాడుతున్నారో నాకు తెలుసు.. కానీ చెప్పను. ఇటీవల పార్టీ మీటింగ్ వదిలేసి ఆయన దిల్లీకి ఎందుకు వెళ్లారు? భాజపా, బీఆర్ఎస్‌లు కలిసి పోటీ చేస్తాయనడంలో అనుమానమే లేదు. సీబీఎస్ఈలో జవాబపత్రాలు తారుమారు చేసిన గ్లోబరీనా.. కేటీఆర్ బినామీ సంస్థ. గ్లోబరీనా సంస్థ కేటీఆర్ బినామీదేనని ఆరోపించిన సీఎం అదే ఇప్పుడు పేరు మార్చుకుందన్నారు. 2034 వరకు రాష్ట్ర రాజకీయాల్లోనే ఉంటాను. పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్, నాది విజయవంతమైన కాంబినేషన్. మేం అన్ని ఎన్నికలు గెలిచాం. భవిష్యత్తులోనూ విజయం సాధిస్తాం. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆయనకు మంచి పదవి రావొచ్చు. జీహెచ్ఎంసీ ఎన్నికలకు ఇప్పుడే తొందర లేదు. ఎన్టీఆర్‌ను కులం, ప్రాంతంతో పోల్చడం బుద్ధిలేనితనం. పొట్టి శ్రీరాములు వర్సిటీకి సురవరం పేరు పెట్టిందే నేను. వివాదాలు, సెంటిమెంట్‌తో రాజకీయాలు చేయాలని అనుకోవడం లేదని సీఎం రేవంత్ వ్యాఖ్యానించారు.

# బీఆర్ఎస్ నేత బాల్క సుమన్ అరెస్ట్

**-సింగరేణిపై.. అనుచిత వ్యాఖ్యలు**
**-తెలంగాణ భవన్ వద్ద హైటెన్షన్**
**-పోలీసులను అడ్డుకున్న బీఆర్ఎస్ కార్యకర్తలు**




హైదరాబాద్,

సింగరేణి సంస్థపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బీఆర్ఎస్ పార్టీ కీలక నేత బాల్క సుమన్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఉండగా పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకుని నాంపల్లి కోర్టుకు తరలించారు. అంతకు ముందు బాల్క సుమన్‌ను అరెస్ట్ చేసేందుకు పోలీసులు శనివారం ఉదయం తెలంగాణ భవన్ దగ్గరకు వెళ్లారు. ఈ నేపథ్యంలో తెలంగాణ భవన్ దగ్గర ఉద్రిక్తత చోటుచేసుకుంది. బీఆర్ఎస్ భవన్‌లో ఉన్న బాల్క సుమన్‌ను అదుపులోకి తీసుకునేందుకు పోలీసులు లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించారు. దీంతో బీఆర్ఎస్ కార్యకర్తలు వారిని అడ్డుకున్నారు. పోలీసులతో వాగ్వాదానికి దిగారు. పోలీసులు గో బ్యాక్ అంటూ నినాదాలు చేశారు. బీఆర్ఎస్ కార్యకర్తలను పోలీసులు చెదరగొట్టారు. అనంతరం సుమన్‌ను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

పలు సెక్షన్ల కింద కేసులు

బాల్క సుమన్‌పై 326(g), 351(3), 353(1)(ఎ), r/w55, r/w 61(2)(a), ఎం 4 pdppa కింద కేసు నమోదైంది. ఆనంద్ అనే వ్యక్తి బాల్క సుమన్‌పై నాంపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బొగ్గు గని కార్మికుల సమావేశంలో బాల్క సుమన్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారంటూ ఫిర్యాదులో పేర్కొన్నాడు. 'సింగరేణిని తగలపెట్టండి. మిలిటెంట్ యాక్టివిటీ చేయాలి. ఆఫీసులను తగలబెడదాం. నెల రోజులు జైలుకు పోయి వస్తాము' అని బాల్క సుమన్ కామెంట్ చేసినట్లు ఆనంద్ తెలిపాడు.

ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే జైలుకు పంపుతున్నారు: బాల్క సుమన్

పోలీసులు అరెస్ట్ చేయడానికి ముందు బాల్క సుమన్ మీడియాతో మాట్లాడుతూ.. నేను ఎక్కడికీ పారిపోలేదు. తెలంగాణ భవన్‌లోనే ఉన్నా. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే జైలుకు పంపుతున్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో నాపై 250కి పైగా కేసులు పెట్టారు. క్యాతనపల్లి ఎన్నిక సమయంలోనూ నన్ను జైల్లో పెట్టారు. ఇప్పుడు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం నన్ను టార్గెట్ చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రశ్నిస్తూనే ఉంటాం. సింగరేణిలో వారసత్వ ఉద్యోగాలు ఇస్తామన్నారు. దానినే ప్రశ్నిచ్చా. మరోసారి నన్ను జైలుకు పంపాలని రేవంత్, వివేక్ ప్రయత్నిస్తున్నారు. నన్ను జైలుకు పంపి పైశాచిక ఆనందం పొందాలని చూస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రశ్నిస్తూనే ఉంటాం' అని అన్నారు.

## కర్నాటక సీఎంగా డీకే శివకుమార్

మొదటి తరువాయి

సీఎల్పీ నేతగా డీకే శివకుమార్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ఏఐసీసీ పరిశీలకులు ప్రకటించారు. కాగా కేవలం పది నిమిషాల్లోనే సీఎల్పీ భేటీ ముగియడం గమనార్హం.

జూన్ 3న ప్రమాణ స్వీకారం

కర్నా టక కొత్త సీఎం డీకే శివకుమార్ ప్రమాణ స్వీకారోత్సవం జూన్ 3న జరగనుంది. ఈ విషయాన్ని కర్నా టక కాంగ్రెస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు జీసీ చంద్రశేఖర్ ప్రకటించారు. కొత్త ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమం లోక్‌భవన్‌లో జరుగనుందన్నారు. ఈ కార్యక్రమాన్ని నిరాడంబరంగా నిర్వహించాలనే ఉద్దేశంతోనే సీఎం ప్రమాణస్వీకారోత్సవ వేదికను లోక్‌భవన్‌కు మార్చినట్టు చంద్రశేఖర్ తెలిపారు. ట్రాఫిక్ రద్దీ తలెత్తకుండా, ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు పార్టీ కార్యకర్తలు, మద్దతుదారులు ఎవరు కూడా లోక్‌భవన్‌కు రావద్దన్నారు. పార్టీ నిర్ణయానికి అందరూ సహకరించాలని కోరారు.

గవర్నర్ తో డీకే భేటీ

లోక్‌భవన్‌లో శనివారం ఉదయం గవర్నర్ థావర్ చంద్ గహ్లోత్‌తో డీకే శివకుమార్ భేటీ అయ్యారు. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లపైనే వీరిద్దరి మధ్య ప్రధానంగా చర్చ జరిగినట్టు సమాచారం. గవర్నర్ ఆదివారం ధర్మస్థలలో జరిగే ఉపరాష్ట్రపతి పర్యటనకు హాజరుకావాల్సి ఉన్న నేపథ్యంలో ఆయన బెంగళూరు వెళున్నారు. గవర్నర్ అందుబాటులో ఉండరనే ఉద్దేశంతోనే, సీఎల్పీ సమావేశానికి ముందే డీకే ఆయనతో భేటీ అయినట్టు పార్టీ వర్గాలు తెలిపాయి.

## మహిళలు జెండర్ రిసోర్స్ సెంటర్ను ఆశ్రయించి సహాయం పొందవచ్చు

మొదటి తరువాయి




ఈ కార్యక్రమంలో దేవరకొండ ఎంపీడీవో డ్యానీయేలు సిఐ వెంకట్ రెడ్డి సెర్ఫ పిఎం లింగం గౌడ్ మండల సమైక్య అధ్యక్షురాలు జ్యోతి ఏపిఎం విజయలక్ష్మి సర్పంచుల పోరం అధ్యక్షులు కొర్ర రామసింగ్ నాయక్ సిడిపివో చంద్రకళ సీసీలు జేండర్ కమిటి సభ్యులు వివో ఏలు మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్.. జిల్లాల టూర్

ఈ సందర్భంగా ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు. కాగా, తెలంగాణ ప్రభుత్వం కోహెడలో 239 ఎకరాల్లో అత్యాధునిక సౌకర్యాలతో మార్కెట్‌ను నిర్మించింది. ఆ తర్వాత అదే రోజు మహబూబ్‌నగర్ జిల్లాలో సీఎం రేవంత్ పర్యటిస్తారు. రాత్రికి సోమశిలలో బస చేయనున్నారు. జూన్ 4న జూరాల, నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పనులను పరిశీలిస్తారు. నార్లాపూర్, వట్టెం, ఏదుల రిజర్వాయర్లను సందర్శించి పెండింగ్ ప్రాజెక్టులపై సమీక్ష నిర్వహించనున్నారు. జూన్ 5న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో మహిళా సంఘాలకు బస్సులను రేవంత్ రెడ్డి పంపిణీ చేయనున్నారు. రూ.199 కోట్లతో కొనుగోలు చేసిన 553 బస్సులను మహిళలకు అందించనున్నారు. కాగా, మహిళా సంఘాలకు బస్సులు అందించి, వాటిని తెలంగాణ ఆర్టీసీకి అద్దెకు ఇచ్చే అవకాశాన్ని రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తోంది.

## ఒక్క ఏడాది ఆగండి..కాంగ్రెస్‌కు మిత్తితో చెల్లిద్దాం

మొదటి తరువాయి

ఇల్లు కట్టకపోగా, హైడ్రాను తెచ్చి వేలాది ఇండ్లను కూలగొట్టారని ఆరోపించారు. ఒక్క ఏడాది కష్టపడండీ చాలు కాంగ్రెస్ పాలకులకు మిత్తితో సహా చెల్లించే సమయం వస్తుందని వ్యాఖ్యానించారు. కేంద్ర ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న సర్ పట్ల పార్టీ కార్యకర్తలు అందరూ అప్రమత్తంగా ఉంటూ అర్హుల ఓట్లు పోకుండా చూడాలని చెప్పారు. ముషీరాబాద్ నియోజక వర్గ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం శనివారం ఓ ఫంక్షన్ హాలులో ఎమ్మెల్యే ముఠా గోపాల్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కేటీఆర్ ప్రత్యేక ఓటర్ సవరణ, బీఆర్ఎస్ పార్టీ డిజిటల్ సభ్యత్వ నమోదు పట్ల పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలపై రాహుల్ గాంధీనీ యువత నిలదీయాలన్నారు. తెలంగాణ యువతకు మా కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం చేస్తే తిరిగి వచ్చి అండగా నిలబడతానని మాయమాటలు చెప్పిన రాహుల్ గాంధీ ఇప్పుడు ఎటు పోయారని ప్రశ్నించారు. పార్టీ తరఫున ఎంపిక చేసిన బీఎల్ఏలు ఏ ఒక్కరి ఓటు తొలగకుండా కాపాడే ప్రయత్నం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీ సురభి వాణిదేవి, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి అర్.ఎస్ ప్రవీణ్ కుమార్, పార్టీ నేతలు ఎమ్మెన్ శ్రీనివాస్, ముఠా జై సింహ, నాగేష్ ముదిరాజ్, ఎడ్ల హరిబాబు యాదవ్, ముచ్చకుర్తి ప్రభాకర్, బూత్ కమిటి ప్రతినిధులు పాల్గొన్నారు.

## దేశానికి "ధర్మ హింస" అవసరమే..

మొదటి తరువాయి

. భారతీయ తత్త్వశాస్త్రంలో "అహింసా పరమో ధర్మః, ధర్మ హింసా తథైవ చ" అనే సూక్తిని యోగి ప్రస్తావించారు. దీని అర్థం అహింస గొప్ప ధర్మమే అయినప్పటికీ, ధర్మాన్ని కాపాడటానికి అవసరమైన హింస కూడా ధర్మమే అనే భావన. ఈ సిద్ధాంతాన్ని భారతీయ ఇతిహాసాలు, పురాణాలు కూడా ప్రతిపాదించాయని ఆయన అన్నారు. అన్యాయం, అధర్మం, దుర్మార్గాన్ని నిర్మూలించేందుకు అవసరమైన సందర్భాల్లో శక్తిని వినియోగించడం సమాజ ప్రయోజనాల దృష్ట్యా సమర్థనీయమని వివరించారు. దేశ భద్రత విషయంలో భారత సైన్యం, భద్రత బలగాల పాత్రను యోగి ప్రత్యేకంగా ప్రశంసించారు. దేశ భద్రతను కాపాడటంతో పాటు అంతర్గత భద్రతను పరిరక్షించడంలో భద్రతా దళాలు చేస్తున్న త్యాగాలు అమూల్యమని అన్నారు. ఉగ్రవాదం, తీవ్రవాదం, దేశ వ్యతిరేక కార్యకలాపాలను ఎదుర్కొనే సమయంలో కేవలం శాంతి సందేశాలు సరిపోవని, అవసరమైన చర్యలు తీసుకోవాలనేదేనని పేర్కొన్నారు. యోగి వ్యాఖ్యలు భారతదేశ భద్రత విధానానికి సంబంధించిన విస్తృత చర్చ దారితీశాయి. ఒకవైపు శాంతి, అహింస వంటి విలువలను కాపాడటూనే, మరోవైపు దేశ ప్రయోజనాలకు ముప్పు కలిగించే శక్తులపై కఠిన వైఖరి అవలంబించాల్సిన అవసరాన్ని ఆయన గుర్తుచేశారు. ప్రజాస్వామ్యంలో శాంతియుత సహజీవనం అత్యంత ముఖ్యమైనదే అయినప్పటికీ, దేశ సమగ్రత, ప్రజల భద్రత విషయంలో రాజీ పడకూడదనే సందేశాన్ని ఆయన ఇచ్చారు.

# రైతులను మళ్లీ మళ్లీ మోసం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

**-వ్యవసాయ కార్మిక సంఘం నేత ధనంజయనాయుడు విమర్శ**

సామాజిక తెలంగాణ సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మే 30

రైతులను కేంద్ర ప్రభుత్వం మోసానికి గురిచేస్తుందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు ఆరోపించారు శనివారం సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం బోడోలదిన్నె గ్రామంలో కేంద్ర ప్రభుత్వం వరికి మద్దతు ధర కేవలం 72 రూపాయలు మాత్రమే పెంచడాన్ని నిరసిస్తూ వ్యవసాయ కార్మిక సంఘం మరియు రైతు సంఘం ఆధ్వర్యంలో అట్టి జీవో కాపీలను దగ్ధం చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ.... కేంద్ర ప్రభుత్వం 2026- 27 వరి పంటలకు కనీస మద్దతు ధరలను నామమాత్రపుగా పెంచి రైతులుకు అవసరమైన అడుగు మందుల రేట్లు బస్తా ఒక్కంటికి వెయ్యి రూపాయలు పెంచి రైతులను వ్యవసాయానికి దూరం చేసేందుకు కుట్ర పన్నుతోందని తెలంగాణ రాష్ట్రంలో 25 లక్షల ఎకరాల్లో వరి పశీడకుండా చేసేందుకు కుట్రలు పన్ను తోశీదని ఎరువులు, పురుగు మందులు, డీజిల్,పెట్రోల్, విద్యుత్తు, నీరు వరి సాగు పెట్టుబడి ధరలు భారీగా పెరిగిన నేపథ్యంలో ఎంఎస్పి ఏమాత్రం సరిపోవని తక్షణమే క్వింటాల్ వరి ధాన్యానికి 3,500 మద్దతు ధర ప్రకటించాలని ధరలను సవరించేంతవరకు పోరాడుదాం అని కేంద్రం ప్రకటించిన నామమాత్రపు ధరలు అత్యంత



దారుణంగా ఉన్నాయని నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వానికి ఉన్న రైతు వ్యతిరేక స్వభావం మరోసారి బట్టబయలు అయిందని 2014 నుంచి ఈనాటి వరకు వ్యవసాయాన్ని ధ్వంసం చేసేందుకు నరేంద్ర మోడీ అనేక కుట్రలు పన్నుతున్నారని బిజెపి ప్రభుత్వం ముమ్మాటికి రైతు వ్యతిరేక ప్రభుత్వమని అన్నారు క్వింటాల్ వరి ధాన్యానికి కేవలం 72 రూపాయలు మాత్రమే పెంచి అడుగు మశీదు కట్టలకు బస్తా ఒక్కంటికి వెయ్యి రూపాయలు పెంచడం ఏమిటని బిజెపి పార్టీలో ఉన్న రైతులు కూడా మౌనం వీడి రోడ్లమీద రావాలని చీటికిమాటికి నెత్తిన నోరు పెట్టుకుని మొత్తుకొనే బిజెపి చీఫ్ రామచంద్రరావు ఈ విషయంలో రైతులకు ఏమి సమాధానం చెబుతారని

బిజెపి ప్రభుత్వం ముమ్మాటికి అంబానీ ఆధాని లాంటి కార్పొరేట్ వర్గాలకు లాభం చేకూర్చే ప్రభుత్వమే తప్ప రైతులకు వ్యవసాయ కూలీలకు గ్రామీణ పట్టణ కార్మికులకు బిజెపి ప్రభుత్వ వల్ల ఎలాంటి ఉపయోగం లేదని విషయం స్పష్టం అవుతుందని వారు కేవలం మతాన్ని మాత్రమే నమ్ముకొని రాజకీయాలు చేస్తున్నారని గ్రామీణ ప్రాంతాల రైతులు వ్యవసాయ కూలీలు గ్రామీణ కార్మికులు గమనంలో ఉంచుకొని చైతన్యం కావలసిన సమయం ఆసన్నమైందని అన్నారు కేంద్ర ప్రభుత్వ జీవో కాపీలను దగ్ధం చేసిన వారిలో మండల సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమ్రాజు వెంకట్ ఏఐవైఎఫ్ నేరేడుచర్ల పట్టణ అధ్యక్షుడు పరికె భరత్ కుమార్ రెడ్డి రాజసింహారెడ్డి బోడోలదిన్నె సిపిఐ గ్రామ కార్యదర్శి దుర్గం కళింగం గ్రామపంచాయతీ వార్డ్ మెంబర్లు రాములు మల్లెపూల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు

# రాష్ట్ర మంత్రివర్యులు దుద్దుల్ల శ్రీధర్ బాబు 57వ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి

సామాజిక తెలంగాణ

కాటారం మండల కేంద్రంలో గారె పల్లి చౌరస్తా వద్ద ఏర్పాటుచేసిన తెలంగాణ రాష్ట్ర ఐటీ మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు 57వ జన్మదిన వేడుకలను కాటారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాటారం హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మంత్రి శ్రీధర్ బాబు ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ప్రార్థించారు. అనంతరం పార్టీ నాయకులు కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే పేద ప్రజలకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేసి సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మంత్రిశ్రీధర్ బాబు ప్రజలకు అందిస్తున్న సేవలను కొనియాడుతూ ఆయన నాయకత్వంలో రాష్ట్రం మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి ఏఎంసీ చైర్మన్ పంతకాని తిరుమల జిల్లా అధికార ప్రతినిధి పంతకాని సమ్మయ్య మంథని





డివిజన్ అధ్యక్షులు చీమల సందీప్ సర్పంచ్ల ఫోరం మండల్ అధ్యక్షులు అజ్మీర కిషన్ నాయక్ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు గద్దె సమ్మిరెడ్డి మాజీ జెడ్పిటిసి ఆంగోత్ సుగుణ ఉపసర్పంచ్ కొండ గొర్ల బానయ్య ఎంపీటీసీ జాడి మహేశ్వరి కాంగ్రెస్ నాయకులు గంట దేవదాస్ కడారి విక్రమ్ పసుల మొగిలి కొండ గొర్ల రామ్ నారాయణ బీరెల్లి మహేష్ గజ్జల రాజేందర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు

# కుక్కలు కోతులను నివారించాలి బి ఆర్ ఎస్ డిమాండ్

భువనగిరి, మే 30 సామాజిక తెలంగాణ

భువనగిరి పట్టణం లో కుక్కలు కోతులు నివారించాలని బిఆర్ఎస్ పార్టీ పట్టణ శాఖ ఆధ్వ ర్యంలో మున్సిపల్,కమిషన ర్ కి కౌన్సిలర్లు,మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కలిసి వినతి పత్రంఅందజేసిన అనంతరం పట్టణ అధ్యక్షులు కిరణ్,కుమార్ మాట్లాడుతు భువనగిరి,పట్టణం లో నిత్యం ప్రజలు కుక్కలు మరియు కోతుల,బారినపడి గాయాలు ఈ మధ్యకాలంలో కావడం జరుగుతుంది తారకరామ నగర్ లో ఒక బాబు కన్ను కోల్పోవడం జరిగిందని మరియు,నిన్న హౌసింగ్ బోర్డు లో చిన్న బాబు తీవ్ర గాయాల పాలు కావడం జరిగిందని అన్నారు.అయినా కూడా మున్సిపల్ పాలకవర్గం మరియు,అధికారులు మొద్దు నిద్ర నటిస్తూ ఎమర్జెన్సీ కానీ వాటికి అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేయడం కానీ నిజంగా అత్యవసరం ఉన్న వాటికి చర్చించక పోవడం చాలా బాధాకరవిషయమని అన్నారు.అదే విధంగా ఈ మధ్యలో సుప్రీంకోర్టు కూడా వీధి కుక్కల మీద ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది.అయిన ప్పటికీ,భువనగిరి పట్టణం లోని,35వార్డు లలో కుక్కలను మరియు కోతుల ను వెంటనే పట్టాలని లేనియెడల మున్సిపల్ కార్యాలయాన్ని ముట్ట డిస్తామని హెచ్చరించారు అలాగే,భువనగిరి పట్టణంలో మెప్మా విభాగంలో భారీ అవినీతి జరిగిందని చాలా రోజులుగా ఆరోపణలు వస్తున్న మున్సిపల్ కార్యాల యం నుండి ఈరోజు వరకు కూడా ఎంత అవినీతి జరిగిందో పేపర్ ప్రకటన కానీ అవినీతి చేసిన అధికారుల మీద ఆర్పీల మీద ఎలాంటి చర్యలు తీసుకున్నారు ఇప్పటివరకు





ప్రజలకు తెలియజేయలేదు కావున వెంటనే అవినీతి చేసిన అధికారులను సస్పెండ్ చేయాలని లేనియెడలో బిఆర్ఎస్ పార్టీ తరఫున రానున్న రోజులలో పోరాటం చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమం లో మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ చెన్న స్వాతి మహేష్,కౌన్సిలర్లు నాకోటి నగేష్,చీమల రాజు కుశంగుల రాజు,పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి నాయకులు ఖాజా అజీమో ద్దీన్ తాడూరి బిక్షపతి సుభాష్,ఎండీ అంజద్ ఎండీ నాజిమ్,మోత్కూపల్లిఅజయ్

తదితరులు పాల్గొన్నారు.

## జిడికె 11వ ఇంక్లైన్ పిట్ ఇంజనీర్ రాందాస్ కు ఘన సన్మానం



మే సామాజిక తెలంగాణ గోదావరిఖని న్యూస్

పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపిన ఏఐటియుసి నాయకులు. సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని జిడికె 11వ ఇంక్లైన్ లో పిట్ ఇంజనీర్ గా విధులు నిర్వహించిన రాందాస్ శనివారం పదవీ విరమణ పొందిన సందర్భంగా, గుర్తింపు సంఘం ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి ఆధ్వర్యంలో గని పై ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, బ్రాంచి కార్యదర్శి రంగు శ్రీను రాందాస్ దంపతులకు పూల బొకే అందించి, శాలువా కప్పి పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. రాందాస్ గారి దంపతుల శేష జీవితం ఆనందంగా ఆరోగ్యంగా ఉండాలని వారు ఆకాంక్షించారు. ఇంకా ఈ కార్యక్రమంలో గని అధికారులతో పాటు ఏఐటియుసి నాయకులు సిద్దమల్ల రాజు, నాయిని శంకర్, గొడిశల నరేష్, జాన్ కెనడీ, జక్కుల శ్రీనివాస్, పర్లపెల్లి రామస్వామి తదితరులు పాల్గొని రాందాస్ గారి సేవలను కొనియాడుతూ పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపారు.

## మెట్‌పల్లిలో ఘనంగా మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు



జగిత్యాల సామజిక తెలంగాణ జిల్లా ప్రతి నిధి

కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేసిన కాంగ్రెస్ శ్రేణులు.మెట్‌పల్లి:తెలంగాణ రాష్ట్ర ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలను శనివారం మెట్‌పల్లిలో కాంగ్రెస్ నాయకులు అత్యంత ఘనంగా నిర్వహించారు.టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో నాయకులు కేక్ కట్ చేసి ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకున్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మంత్రి శ్రీధర్ బాబు ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో మరింత ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.రాష్ట్ర అభివృద్ధిలో,ముఖ్యంగా యువతకు ఉపాధి కల్పన మరియు ఐటీ రంగ విస్తరణలో మంత్రి చేస్తున్న కృషి అమోఘమని వారు కొనియాడారు.రాష్ట్ర ప్రగతికి ఆయన నాయకత్వం ఎంతో అవసరమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్,ఏఎంసీ డైరెక్టర్ సంగు గంగాధర్,కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మారుతి, కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబ్బుదిన్ పాషా, యూత్ కాంగ్రెస్ మీడియా కోఆర్డినేటర్ కూన రాకేష్,యూత్ కాంగ్రెస్ సెక్రటరీ అమ్ముల పవన్, సల్ల సునీల్,రెండ్ల వెంకటేష్,కూన సాయితేజ,ముద్దం ప్రశాంత్,మజ్జు,సమీర్ సర్కార్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుని కుటుంబానికి బీఆర్ఎస్ నేత వ్యాళ్ల హరీష్ రెడ్డి ఆర్థిక సహాయం



మే సామాజిక తెలంగాణ గోదావరిఖని న్యూస్

కుటుంబానికి భరోసా కల్పించిన బీఆర్ఎస్ నేతలు... రామగుండం కార్పొరేషన్ 57వ డివిజన్ గోదావరిఖని తిలక్ నగర్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు గులాబ్ ముస్తఫా(అబ్బు) ఇటీవల గుండె పోటు తో మరణించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాళ్ల హరీష్ రెడ్డి శనివారం పార్టీ నాయకులతో కలిసి గులాం ముస్తఫా ఇంటికి వెళ్లారు. కుటుంబాన్ని కలిసి సానుభూతి ప్రకటించారు. వ్యాళ్ల హరీష్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆ కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి మానవత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరు సేవాభావం కలిగి ఉండాలని అన్నారు. ఇదే.ఫౌండేషన్ తరపున తన వంతుగా చేయూతను అందించినట్లు పేర్కొన్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జహీద్ పాషా, పోలాడి శ్రీనివాసరావు, బూరుగు వంశీకృష్ణ, చొప్పరి శ్రీనివాస్, పర్శ స్వాతి, రాజకుమార్, కదర్ల శ్రీధర్, టాటా మ్యాజిక్ సది, సార్ల ఉదయ్, కొండ సురేష్, జక్కుల ప్రేమ్ కుమార్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు



**జగిత్యాల సామజిక తెలంగాణ జిల్లా ప్రతి నిధి**
కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్.శ్రేణులు.ఇబ్రహీంపట్నం:మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఐటీ మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు శనివారం అత్యంత ఘనంగా నిర్వహించబడ్డాయి.కోరుట్ల నియోజకవర్గ టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు పిలుపు మేరకు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మంత్రి శ్రీధర్ బాబు ఆయురారోగ్యాలతో ప్రజా సేవలో మరింత ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.రాష్ట్ర అభివృద్ధికి ఆయన చేస్తున్న కృషిని వారు కొనియాడారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ కొడిమ్యాల దీపక్ రాజ్,ఇబ్రహీంపట్నం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నల్లూరి సాగర్,సేవాదళ్ అధ్యక్షులు ముత్యం రెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు బైండ్ల శ్రీకాంత్,దాసరి మోహన్,పిట్టల వెంకటేష్,కనుక దినేష్,బాస సాయన్న,లక్ష్మణ్,సాగర్,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## వెల్నెస్ హాస్పిటల్ 8వ బ్రాంచ్ ను ఘనంగా ప్రారంభించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే తలసాని



**మే 30 అమీర్పేట్ (సామాజిక తెలంగాణ)**
బేగంపేట్ కంట్రీ క్లబ్ ప్రాంగణంలో వెల్నెస్ హాస్పిటల్ ఎనిమిదవ బ్రాంచ్ ను ఘనంగా ప్రారంభించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పాల్గొని హాస్పిటల్ యాజమాన్యంతో రిబ్బన్ కట్ చేసి జ్యోతి ప్రజ్వలన గావించారు, వెల్నెస్ హాస్పిటల్ ఎండిలు సుమన్, అసద్, వివేకానంద రెడ్డి లకు ప్రత్యేక అభినందనలు తెలిపారు, ఈ కార్యక్రమంలో బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, ఇండియన్ ఇన్స్టిట్యూట్ మెడికల్ సైన్స్ చైర్మన్ కవిత రెడ్డి, మాజీ కార్పొరేటర్ నా మన శేషు కుమారి, సనత్న డివిజన్ అధ్యక్షులు కొలను బాల్ రెడ్డి, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు హాస్పటల్ సిబ్బందితదితరులు పాల్గొన్నారు

## మున్సిపాలిటీ పారిశుద్ధ కార్మికురాలు రాజమ్మను సన్మానించిన

**-అయిజ మున్సిపాలిటీ చైర్మన్ సీ ఎం సురేష్, మున్సిపల్ కమిషనర్**



**సామాజిక తెలంగాణ పత్రిక మే 30**
జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం అయిజ మున్సిపాలిటీలో 25 ఏళ్లుగా శానిటేషన్ సిబ్బందిగా ఎంతో అంకితభావంతో పనిచేసిన రాజమ్మ శనివారం మున్సిపల్ కార్యాలయంలో పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా ఆమె సేవలను గుర్తించిన మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్, వైస్ చైర్మన్ మాల నర్సింహులు, కమిషనర్ చంద్రశేఖర్ రావులు ఆమెను ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా చైర్మన్ సీఎం సురేష్ మాట్లాడుతూ! పట్టణ పరిశుభ్రతలో రాజమ్మ చేసిన కృషి మరువలేనిదని. అప్పట్లో చాలీచాలని జీతంతో కూడా ఎంతో కష్టపడి పని చేశారు .ఆమె బాధ్యతాయుతమైన సేవలు అందరికీ ఆదర్శమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కౌన్సిలర్ శివ, కో- ఆప్షన్ మెంబర్స్ , మున్సిపాలిటీ అధికారులు, శానిటేషన్ సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.

# ఐటీ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు గారి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహణ.ఖని కాంగ్రెస్ నేతలు



**మే సామాజిక తెలంగాణ గోదావరిఖని న్యూస్**
రామగుండం అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు, తెలంగాణ రాష్ట్ర ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు జన్మదినాన్ని పురస్కరించుకొని ఈరోజు ఉదయం స్థానిక గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొంతల రాజేష్ ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు నిరుపేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య, సీనియర్ నాయకులు కాల్వ లింగస్వామి, కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల బాధ్యులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి స్థానిక కార్పొరేటర్ ధూళికట్ట సతీష్ మాట్లాడుతూ, "ప్రజా సంక్షేమం, పారిశ్రామికాభివృద్ధి, సమాచార సాంకేతిక రంగాల విస్తరణలో శ్రీధర్ బాబు రాష్ట్రానికి అందిస్తున్న సేవలు ప్రశంసనీయమైనవి. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు తెలంగాణను పెట్టుబడుల గమ్యస్థానంగా తీర్చిదిద్దడంలో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారు. ఇలాంటి నాయకుడు మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షిస్తున్నాను" అన్నారు.నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొంతల రాజేష్ మాట్లాడుతూ, "శ్రీధర్ బాబు ప్రజల మనిషిగా, అంకితభావం కలిగిన నాయకుడిగా రాష్ట్ర రాజకీయాల్లో ప్రత్యేక గుర్తింపు పొందారు. కాంగ్రెస్ పార్టీ ఈ సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయి" అని పేర్కొన్నారు. నగర మేయర్ మహంకాళి స్వామి మాట్లాడుతూ, "రాష్ట్ర అభివృద్ధి, పారిశ్రామిక పురోగతి, ఐటీ రంగ విస్తరణలో అనంతరం నాయకులు మంత్రి శ్రీధర్ బాబు గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన ప్రజాసేవా ప్రస్థానం మరింత విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు.

# 56 మండలాల్లో ఎన్సీపీ పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు

**-జూన్ 1 నుంచి భారీ ఎత్తున పార్టీ విస్తరణ కార్యక్రమాలు ప్రారంభం మద్దిశెట్టి సామేలు**




**సామాజిక తెలంగాణ మే 30**
ఎన్సీపీ పార్టీ ఎన్డీఏ మహాకూటమి ఎన్సీపీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలోని వరంగల్, మహబూబాబాద్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, ములుగు మరియు జనగామ జిల్లాల్లో పార్టీ బలోపేతం కోసం భారీ ఎత్తున జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు, తెలంగాణ ఆంధ్రప్రదేశ్ ఒడిశా రాష్ట్రాల ఇన్‌చార్జ్ మద్దిశెట్టి సామేలు ప్రకటించారు.ఈ కార్యక్రమాలు 01-06-2026 సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయని తెలిపారు. సుమారు 56 మండలాల్లో పార్టీ జెండా ఆవిష్కరణ, పార్టీ దిమ్మల నిర్మాణం, గ్రామస్థాయి కమిటీల బలోపేతం, సభ్యత్వ నమోదు కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు.ఈ సందర్భంగా మద్దిశెట్టి సామేలు మాట్లాడుతూ, గ్రామ స్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేయడమే ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. యువత, మహిళలు, రైతులు, కార్మికులు మరియు అన్ని వర్గాల ప్రజలను పార్టీ సిద్ధాంతాల వైపు ఆకర్షించి సంస్థాగతంగా పార్టీని మరింత శక్తివంతం చేయడానికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఎన్సీపీ పార్టీ జాతీయ అధ్యక్షురాలు, మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు సునేత్రా పవార్ , పార్టీ జాతీయ జనరల్ సెక్రటరీ, రాజ్యసభ సభ్యులు పార్థ్ పవార్ ఎన్సీపీ జాతీయ అధ్యక్షులు ధీరజ్ శర్మ ఆశీర్వాదాలు మరియు ఆదేశాల మేరకు ఈ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో పార్టీని గ్రామ స్థాయి నుంచి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయికి విస్తరించేందుకు ఈ కార్యక్రమాలు దోహదపడతాయని, రాబోయే రోజుల్లో మరిన్ని ప్రజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమాల్లో సంబంధిత జిల్లాల పార్టీ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్‌చార్జిలు, యువ నాయకులు, మహిళా నాయకులు మరియు పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొననున్నారని తెలిపారు.

మద్దిశెట్టి సామేలు
జాతీయ కార్యవర్గ సభ్యులు ఎన్సీపీ
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఢ ఒడిశా రాష్ట్రాల ఇన్‌చార్జ్
ఎన్సీపీ పార్టీ -- ఎన్డీఏ మహాకూటమి

# దళితులపై వివక్ష చట్ట ప్రకారం నేరం

**-దళిత సమస్యల పరిష్కారం కోసమే పౌర హక్కుల దినోత్సవం**
**-డి వి ఎం సి సభ్యులు బర్రె సుదర్శన్**





**భువనగిరి రూరల్ మే 30 సామాజిక తెలంగాణ**
దళితులపై కుల వివక్ష, అంటరానితనం పాటిస్తే చట్ట ప్రకారం నేరమని, వారిపై కేసులు నమోదు చేస్తామని, దళితుల సమస్యల పరిష్కారం కోసమే ప్రతి నెలా చివరి రోజున పౌర హక్కుల దినోత్సవం నిర్వహిస్తున్నట్లు యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్సీ/ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బర్రె సుదర్శన్ అన్నారు. శనివారం భువనగిరి మండలం చీమల కొండూరు గ్రామంలోని ఎస్సీ కమ్యూనిటీ హాల్లో జరిగిన పౌర హక్కుల దినోత్సవంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో భువనగిరి డిప్యూటీ తహశీల్దార్ కళ్యాణ్ మాట్లాడుతూ గ్రామాల్లో కుల వివక్ష, అంటరానితనం చట్టప్రకారం నేరమని, ఎవరైనా పాల్పడినా,ప్రోత్సహించినా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. సమావేశంలో సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ మాట్లాడుతూ బాల్య వివాహాలు, బాలకార్మిక వ్యవస్థకు, బడి ఈడు పిల్లలు బడికి దూరమైనా బాలల హక్కులకు భంగం కలిగినట్లే అని అన్నారు. దళితుల సమస్యలు చదువు ద్వారానే పరిష్కారం అవుతాయని ఆయన అన్నారు. సమావేశంలో గ్రామంలోని పలు సమస్యల పై చర్చించారు. ఈ సమావేశంలో భువనగిరి డిప్యూటీ తహశీల్దార్ కళ్యాణ్, సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్, పోలీస్ శాఖ(జందార్ ) వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ వడ్డే హరికృష్ణ, పంచాయతీ కార్యదర్శి ఈరబోయిన చంద్రయ్య, గ్రామ పాలన అధికారి బొట్ల రమేష్, హెల్త్ అధికారులు దివ్య, పుష్ప, అంగన్వాడీ టీచర్ రాజ్యలక్ష్మి, గ్రామస్తులు లక్ష్మీ నర్సయ్య, రమేష్, పాండు, దేవయ్య, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# వరద ముప్పు నివారణకు ముందస్తు చర్యలు

**-బదిలీపై వెళ్తున్న అధికారులకు ఘనంగా సన్మానం**



**సామాజిక తెలంగాణ మే 30ఇల్లందు**

ఇల్లందు:రానున్న వర్షాకాలంలో పట్టణ ప్రజలకు వరదల వలన ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఇల్లందు మున్సిపల్ పాలకవర్గం అధికారులకు సూచించింది. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ సాధారణ కౌన్సిల్ సమావేశం అత్యంత ప్రాధాన్యతతో కూడిన వాతావరణంలో జరిగింది. ఈ సమావేశంలో పట్టణ అభివృద్ధి, ప్రజారోగ్యానికి సంబంధించిన 9 ముఖ్యాంశాలతో కూడిన తీర్మానాలను కౌన్సిలర్లు ఏకగ్రీవంగా ఆమోదించారు.ముఖ్యంగా పట్టణంలోని బుగ్గవాగు పరిసర ప్రాంతాల్లో వరద ముప్పు పొంచి ఉన్న లోతట్టు ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని కౌన్సిల్ నిర్ణయించింది. భారీ వర్షాలు కురిసినప్పుడు ప్రజలకు ఇబ్బంది కలగకుండా డ్రైనేజీల పూడికతీత, ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై పాలకవర్గం, అధికారులు సుదీర్ఘంగా చర్చించి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బదిలీపై వెళ్తున్న అధికారులకు వీడ్కోలు:సమావేశం అనంతరం, ఇల్లందు మున్సిపాలిటీలో సుదీర్ఘ కాలం సేవలందించి బదిలీపై వెళ్తున్న మున్సిపల్ మేనేజర్ అంకు షావలి, మున్సిపల్ ఫిట్టర్ ఉట్ల ఈశ్వరయ్య, జవాన్ మాట్ల శ్రీనులను మున్సిపల్ పాలకవర్గం, అధికారులు ఘనంగా సత్కరించారు. విపత్కర పరిస్థితుల్లో వారు అందించిన సేవలను కొనియాడుతూ, శాలువాలు కప్పి జ్ఞాపికలతో సన్మానించి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్, వైస్ చైర్మన్ పెండేల రాజు, కౌన్సిలర్లు కొర్లపాటి శివ కిరణ్, మెరుగు కార్తీక్, రంప రమ్య, దండు సారయ్య, కో-ఆప్షన్ సభ్యులు మడుగు సాంబమూర్తి, పర్రె స్వర్ణలత, మున్సిపల్ కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్, డి ఈ మురళి, ఏఈ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం ఏరియా-I, నూతన డివిజన్ కమిటీ ఎన్నిక









**మే సామాజిక తెలంగాణ గోదావరిఖని న్యూస్**

సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ రామగుండం ఏరియా-I, తేది 29.05.2026న జనరల్ బాడీ సమావేశం కేంద్ర కార్యాలయం గోదావరిఖని జరిగింది. జనరల్ బాడీ సమావేశం పర్యవేక్షకులుగా శ్రీ మండ రమాకాంత్, ABKMS-దీమీ జాతీయ కార్యవర్గ సభ్యులు పాల్గొని మాట్లాడుతూ సంస్థ అభ్యున్నతికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని తేది 07.06.2026న భూపాలపల్లి లో జరుగు 29వ ద్వైవార్చిక మహాసభలను విజయవంతం చేయాలని కోరినారు. సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ యూనియన్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య నూతన కమిటీని సభ్యుల సమక్షంలో 2026-28 ఆర్థిక సంవత్సరానికి ప్రకటించిన అనంతరం మాట్లాడుతూ సింగరేణి పరిశ్రమ పరిరక్షణ,కార్మిక హక్కుల సంరక్షణ కొరకు అహర్నిశలు కృషి చేయాలని, సింగరేణి కార్మికులకు కోల్ ఇండియా మాదిరిగా అలవెన్సులుపై ఆదాయ పన్ను రియంబర్స్ మెంటు చెల్లించాలని డిమాండ్ చేసినారు. సింగరేణి పరిశ్రమ ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య రాష్ట్ర ప్రభుత్వం నుండి రావలసిన విద్యుత్తు బొగ్గు బకాయిలు సుమారు రూ.51,149 వేలకోట్లు సింగరేణి సంస్థకు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసినారు.12వ వేజ్ బోర్డు కొరకు ప్రత్యేకమైన కృషి బిఎంఎస్ చేస్తుందని తేది 30.06.2026 కాల పరిమితి ముగుస్తున్న నేపథ్యంలో తేది 01.07.2026 నుండి 12వ వేజ్ బోర్డు ప్రారంభం అవుతున్నందున కోల్ ఇండియా యాజమాన్యం కమిటీ నిర్మాణానికి వెంటనే నోటిఫికేషన్ జారీ చేయాలని డిమాండ్ చేసినారు. సింగరేణి సంస్థలో రాజకీయ జోక్యం నివారణకు నిర్మూలనకు కార్యాచరణ మహాసభలలో చేస్తామని తెలిపారు, సింగరేణి సంస్థలో నూతన బొగ్గు గనుల ప్రారంభ దిశకు కార్యాచరణ రూపొందిస్తామని తెలిపినారు, సింగరేణి సంస్థలో గతంలో నడిచిన కార్పొరేట్ మెడికల్ బోర్డును యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేసినారు.

ఏరియా ఉపాధ్యక్షులుగా:- కర్రావుల మహేష్, మోటార్ వెహికల్ డ్రైవర్, ఏరియా వర్క్ షాప్

ఏరియా కార్యదర్శిగా మేడ రామ్మూర్తి, మోటార్ వెహికల్ డ్రైవర్, MOCP5

**జాయింట్ సెక్రటరీలు:-**

1. సంగాని సాంబయ్య, సపోర్ట్ మెన్,GDK.No.2A
2. పెంచాల వెంకటస్వామి, అసిస్టెంట్ చైన్ మెన్,GDK.2Inc.
3. ఆకుల కోటేష్, జనరల్ అసిస్టెంట్ 2 ఇంక్లైన్.
4. అడ్ల వెంకట్ రెడ్డి, ఈ.పి ఫిట్టర్, మీజూ5.

ఆర్గనైజింగ్ సెక్రటరీలు

1. ఎల్లావుల కోటయ్య కోల్ కట్టర్, 2 ఇంక్లైన్.
2. జనగామ తిరుపతి, జనరల్ అసిస్టెంట్, GDK.11 ఇంక్లైన్.
3. బొజ్జ నాగరాజు జనరల్ అసిస్టెంట్, 11 ఇంక్లైన్.
4. చెల్పూరి రాజశేఖర్,

కోశాధికారి:-గంగిశెట్టి నరసింహులు, ఎలక్ట్రీషియన్,జి.డి.కే.1ఇంక్లైన్

ఆఫీస్ సెక్రటరీ (కార్యాలయ ప్రముఖ):-మేడ అజయ్ కుమార్, సీనియర్ మైనింగ్ సర్దార్, జి.డి.కే.నెం.1 ఇంక్లైన్.

యతిపతి సారంగపాణి ప్రధాన కార్యదర్శి నిర్వహించిన, కర్రావుల మహేష్ ఏరియా ఉపాధ్యక్షులు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆకుల హరిణ్, సెంట్రల్ ట్రెజరర్, సాయవేణి సతీష్, వడ్డేపల్లి కుమారస్వామి, పిట్ కార్యదర్శులు పల్లె శ్రీనివాస్ తాట్ల లక్ష్మయ్య, చెన్న సతీష్, వేల్పుల లక్ష్మణ్, తుమ్మ గట్టయ్య, నాగ అనిల్ సాగర్, పుప్పాల నాగేంద్రప్రసాద్, బోడకుంట రాజేశం,పల్లె రవి, ఆరెపల్లి వెంకటరాజం, జనగామ రాయలింగు, చిగురు లక్ష్మణ్, గొడుగు సమ్మయ్య, వేల్పుల సతీష్, రామినేని సదానందం తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా

# వంశీ మోహన్ యాదవ్ ను నియమించిన ఎంపీ ఆర్ కృష్ణయ్య



**బషీర్ బాగ్, మే 30 (సామాజిక తెలంగాణ) :**

ఫీజుల రియంబర్స్ మెంట్ పథకాన్ని యాదాతథంగా అమలు చేయకపోతే ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతామని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు రాజ్యసభ సభ్యుడు అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య హెచ్చరించారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆర్.కృష్ణయ్య తో పాటు మండలి ప్రతిపక్ష నేత మధుసూధనచారి, పలువురు బీసీ సంఘాల నాయకులు విచ్చేశారు.ఈ సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా వంశీ మోహన్ యాదవ్ ప్రమాణ స్వీకారం చేశారు. బీసీలు ఉన్నత చదువులు చదువుకుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఓర్వలేక పోతున్నారని తన వైఖరి మార్చుకోకపోతే పతనం తప్పదని కృష్ణయ్య అన్నారు. రాష్ట్రంలోని 14 లక్షల మంది విద్యార్థులు ఈ పథకం ద్వారా ఉన్నత చదువులు చదువుతున్నారని గుర్తు చేశారు. ఈ పథకాన్ని దశలవారీగా నీరు గార్చి ఎత్తివేసే కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు.ఈ పథకం పెట్టిన తర్వాత తెలుగు రాష్ట్రాల్లో పేద వర్గాలు ఉచితంగా ఉన్నత విద్యా, వృత్తి విద్యా కోర్సులు చదువు తుంటే అగ్రకులాల ప్రభుత్వాలు ఓర్వలేక పోతున్నాయని విమర్శించారు. కొత్తగా జారీ చేసిన జోవో నెంబర్ 7ను ఉపసంహరించుకోవాలనీ పాత విధానాన్ని కొనసాగించాలని కోరారు. హైకోర్టు సింగిల్ జడ్జి తీర్పుపై ఫుల్ బెంచ్ కు అప్పీల్ చేయాలని, పెండింగులో ఉన్న ఫీజు బకాయిలు 8వేల కోట్లు వెంటనే చెల్లించాలని కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీసీ నేతలు గుజ్జ సత్యం, డా. అరుణ్ కుమార్. వి.జి.ఆర్ నారగోని, కత్తి వెంకటస్వామి, మేకల రాములు యాదవ్, నీల వెంకటేష్, అనంతయ్య, అంజి, లలిత యాదవ్, సింహ, ధనరాజ్, బీమ్ రాజ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ నారాయణ ఉన్నత పాఠశాల యందు ప్రీ ప్రైమరీ ఉపాధ్యాయుల శిక్షణ శిబిరం



**మే 30 జూబ్లీహిల్స్ (సామాజిక తెలంగాణ)**

హైదరాబాద్ జోన్ 1 నారాయణ ప్రీ ప్రైమరీ ఉపాధ్యాయుల శిక్షణ సమావేశం జూబ్లీహిల్స్ నారాయణ ఉన్నత పాఠశాల యందు ఘనంగా ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా వచ్చే విద్యా సంవత్సరం పాఠ్య ప్రణాళిక మరియు విద్యార్థులను తీర్చిదిద్దే విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను తదితర విషయాలపై ఏడు రోజుల పాటు ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న జిఎం గోపాల రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులకు ఇంత చక్కటి శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన మేనేజ్మెంట్ కు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ,ఉపాధ్యాయులు ఈ శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకుని విద్యార్థులను ఉత్తమ పౌరులు గా తీర్చిదిద్దాలని కోరారు.ఈ కార్యక్రమం లో ఎస్ ఎన్ జోన్ ఎజిఎం శ్రీనివాస రెడ్డి ,ఎస్ బి డి జోన్ ఎజిఎం పురుషోత్తం రెడ్డి ,కె పి జోన్ ఎజిఎం వేణుగోపాల్ ,కె పి హెచ్ బి జోన్ ఎజిఎం వైజయంతీ,పాన్ ఇండియా హెచ్ ఓ డి శ్రీవల్లీ, ఆర్ ఐ డీ అబిదున్నిస ,ఆర్ఐ మాధవ రెడ్డి, ప్రిన్సిపల్స్ ,కో ఆర్డినేటర్స్ రష్మిక, అంబిక, సోనియా, వనిత ,వైస్ ప్రిన్సిపల్స్, ఎ ఓ హరికృష్ణ పాల్గొన్నారు.

# ప్రజా ఆరోగ్యమే ప్రధాన లక్ష్యం

**-థీ సన్స్ ఆఫ్ థండర్ సత్క్రియ వరల్డ్ వైడ్ మినిస్ట్రీస్ ఉచిత వైద్య శిబిరం**




**మందమర్రి మే 30: (సామాజిక తెలంగాణ):**

ప్రజారోగ్యమే ప్రధాన లక్ష్యంగా థీ సన్స్ ఆఫ్ థండర్ సత్క్రియ వరల్డ్ వైడ్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో శనివారం మందమర్రి పాత బస్టాండ్ ప్రాంతంలోని ఫస్ట్ బిలీవర్స్ థండర్ చర్చ్ ప్రాంగణంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.శిబిరంలో ప్రభుత్వ వైద్యురాలు డాక్టర్ ఇవాంజలిన్ ఆధ్వర్యంలో డాక్టర్ లక్ష్మి ప్రసన్న, డాక్టర్ డైసీలు పాల్గొని ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించారు. హెచ్‌బీ, రక్తంలో చక్కెర స్థాయి (ఆర్‌బీఎస్) ఎత్తు, బరువు తదితర పరీక్షలు నిర్వహించి అవసరమైన వైద్య సూచనలు అందజేశారు.ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ జూపాక సోలోమన్,జూపాక సుజాలత మాట్లాడుతూ.. సమాజంలోని ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై అవగాహన పెంపొందించు కోవాలని సూచించారు. పేద ,మధ్యతరగతి ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడమే తమ సంస్థ ప్రధాన లక్ష్యమని తెలిపారు. భవిష్యత్తులోనూ ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు.శిబిరంలో 80 మందికి పైగా ప్రజలు ఆరోగ్య పరీక్షలు చేయించుకుని వైద్యుల సలహాలు పొందారు. ఏఎన్ఎంలు,ఆశా కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొని సేవల నిర్వహణలో సహకరించారు.

# లీక్ అవుతున్న మిషన్ భగీరథ నీరు



**మందమర్రి మే 30: (సామాజిక తెలంగాణ):**

మందమర్రి పట్టణంలోని స్టేషన్ రోడ్ లో ఇటీవల పైపులన్నీ లీకేజీ అరికట్టేందుకు మున్సిపల్ అధికారుల ఆధ్వర్యంలో మరమ్మతులు చేపట్టారు. మరమ్మతులు చేసి కాల్వ పూడిచినప్పటికీ తిరిగి మళ్లీ నీరు రావడంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.అంతేగాక ఆంజనేయ కిరాణం ముందు ఇటీవల పైపులను మరమ్మతులు చేపట్టారు.ఆ ప్రాంతంలో తవ్విన రోడ్డును సరిగ్గా పూడ్చాక పోవడంతో గుంతల మయంగా మారి రాకపోకలకు స్థానికులకు ఇబ్బందిగా మారింది. ద్విచక్ర వాహనాలు అదుపుతప్పి పడుతున్నాయని పలువురు పేర్కొన్నారు. మున్సిపల్ అధికారులు, నాయకులు,ఇప్పటికైనా స్పందించి ఆ రోడ్డు మరమ్మతులు చేసి నీరు లీకేజీ కాకుండా చేయాలని స్థానికులు కోరుతున్నారు.

# ఫిష్ మార్కెట్ ,ఫిషరీ యూనిట్లు ఏర్పాటు చేయాలి

**-రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరికి వినతి పత్రం**

**-ముదిరాజ్ మహాసభ జిల్లా యువజన అధ్యక్షుడు గరిగే సుమన్**



**మంచిర్యాల మే 30: (సామాజిక తెలంగాణ):** మంచిర్యాల జిల్లాలో అధిక సంఖ్యలో ఉన్న ముదిరాజుల జీవనోపాధి కొరకు జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంతో పాటు మందమర్రిలో ఫిష్ మార్కెట్ తోపాటు ఫిషరీ యూనిట్లు ఏర్పాటు చేయాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా యువజన అధ్యక్షుడు గరిగే సుమన్ కోరారు. గురువారం హైదరాబాద్ లో రాష్ట్ర పశుసంవర్ధక, పాడి అభివృద్ధి, మత్స్యశాఖలు,క్రీడలు, యువజన సేవలు శాఖ మంత్రి వాకిటి శ్రీహరిని మర్యాదపూర్వకంగా కలిసి,పలు సమస్యలపై ఆయనకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సుమన్ మాట్లాడుతూ.. జిల్లాలో నివసిస్తున్న ముదిరాజ్ లు తమ జీవనోపాధి కొరకు కులవృత్తి అయిన చేపల పట్టి, వాటిని అమ్మి,వారి కుటుంబాలను పోషించుకుంటున్నారని, జిల్లాలో చాలా కుటుంబాలు చేపల వృత్తి మీదనే జీవిస్తున్నాయని తెలిపారు.జిల్లాలో సరైన మార్కెట్ సౌకర్యం లేకపోవడంతో దీనిపైన జీవిస్తున్న ముదిరాజ్ కుటుంబాలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటూ ఆర్థికంగా నష్టపోతున్నారన్నారు. ముదిరాజ్ ల ఆర్థిక స్వలంబన,అభివృద్ధి కొరకు మంచిర్యాల, మందమర్రి ప్రాంతాలలో ఫిష్ మార్కెట్లు ఏర్పాటు చేయడంతో పాటు దానికి కావలసిన స్థలం,నిధులు, ఇతర సౌకర్యాలు కల్పించాలని,అదేవిధంగా ఫిషర్ యూనిట్లను సైతం మంజూరు చేయాలని కోరారు.

# అర్హులైన వీఓఏలకు సీసీలుగా పదోన్నతి కల్పించాలి



**ఆర్మూర్,మే 30 (సామాజిక తెలంగాణ):** ఆర్మూర్ మండలంలోని ఐకెపి వివోఏలు తమ డిమాండ్లు నెరవేర్చాలని కోరుతూ నిరవధిక సమ్మె చేస్తున్నారు. ఆర్మూర్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద శనివారం తెలంగాణ ఐకెపి వివోఏల ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆరవ రోజు సమ్మె చేశారు.ఈ సందర్భంగా మండల వివోఎల అధ్యక్షురాలు సువర్ణ మాట్లాడుతూ ఐకెపి వివోఏలకు కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.సేర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించి హెచ్ఆర్ పాలసీ వర్తింపజేయాలని కోరారు. అర్హులైన వివోఏలకు సీసీలుగా పదోన్నతి కల్పించాలని విజ్ఞప్తి చేశారు. రూ. 20 లక్షల సాధారణ, ఆరోగ్య, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలన్నారు. ప్రతి గ్రామ సంఘానికి ట్యాబ్ సౌకర్యం,నెట్ కల్పించాలని, జీవో నెంబర్ 58ని సవరించాలన్నారు.సేర్ఫ్ నుంచి వివోఏలకు ఐడి కార్డులు ఇవ్వాలన్నారు.జాబ్ చార్ట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం తమ డిమాండ్లను పరిష్కరించి న్యాయం చేయాలని ఆమె కోరారు.ఈ నిరవధిక సమ్మెలో మండల వివోఏల ఉపాధ్యక్షురాలు నిషిత,కార్యదర్శి అనిత, కోశాధికారి రాజమణి, సహాయ కార్యదర్శి కృష్ణవేణి, వివోఏలు నర్సింలు,ప్రవంతి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ కార్యదర్శికి ఆత్మీయ సన్మానం



**మందమర్రి,మే 30: (సామాజిక తెలంగాణ):** మందమర్రి మండలం ఆదిల్ పేట గ్రామ కార్యదర్శి హిమబిందు బదిలీపై వెల్తుండగా గ్రామస్థులు ఘనంగా సన్మానించారు.శనివారం గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ నెండుగురి పున్నం ఆద్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సన్మానంలో ఉపసర్పంచ్,వార్డు సభ్యులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్బంగా సర్పంచ్ పున్నం మాట్లాడుతు అంకిత బావం,నిబద్ధత తో విదులు నిర్వహించిన కార్యదర్శి బదిలీ కావడం బాధాకరమన్నారు.తన పదవి కాలంలో గ్రామస్థులకు అందుబాటులో ఉండి గ్రామాభివృద్ధికి విశేష కృషి చేశారన్నారు.అనంతరం కార్యదర్శి హిమబిందు మాట్లాడుతు తన పదవి కాలంలో సహకరించిన ప్రజా ప్రతినిదులకు గ్రామస్థులకు ఆమే కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కొట్రంగి రాజన్న,వార్డ్ సభ్యులు కటికల లక్ష్మి, రాధబాయి,నెండుగురి లిఖిత,ఆకుల వేణు,రాజ్, ఈజీఎస్ టిఎ కుమార్,
ఈజీఎస్ ఫెల్ట్ అసిస్టెంట్లు ఈద లింగయ్య, నెండుగురి బాపు,
కారోబార్ టకిర మల్లేష్,
తదితరులు,పాల్గోన్నారు.

# మన ఊరు మన అంగన్వాడి కార్యక్రమం లో పాల్గొన్న

**-16 వ వార్డు కౌన్సిలర్ మద్దిలేటి, 4 వ వార్డ్ కౌన్సిలర్ జ్యోతమ్మ**




**సామాజిక తెలంగాణ పత్రిక మే 30** జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మున్సిపాలిటీ కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 99 రోజుల ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఐజ పట్టణం ఎస్సీ కాలనీలోని 16, 4 వార్డుల అంగన్వాడి కేంద్రలలో నిర్వహించిన మన ఊరు -- మన అంగన్వాడి" కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా 16వ వార్డ్ కౌన్సిలర్ మద్దిలేటి ,4 వ వార్డ్ కౌన్సిలర్ జ్యోతమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మద్దిలేటి గారు మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రంలో కొత్త అడ్మిషన్లు ప్రారంభమైనట్లు తెలిపారు. అంగన్వాడి కేంద్రం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పనిచేస్తుందని, చిన్నారులకు చక్కటి ఆటలు, పాటలు, కథలతో పాటు ఉచిత తెలుగు, ఇంగ్లీష్ బోధన అందిస్తున్నట్లు తెలిపారు. పిల్లల మానసిక వికాసం, మేధాశక్తి పెంపొందించే విధంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. అలాగే ప్రతిరోజు ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజన సదుపాయం కల్పిస్తున్నట్లు వెల్లడించారు. నర్సరీ నుండి యూకేజీ వరకు విద్యా బోధన అందించే ఈ అంగన్వాడి కేంద్రంలో తల్లిదండ్రులు తమ పిల్లలను చేర్పించాలని కౌన్సిలర్ మద్దిలేటి కోరారు."స్వచ్ఛతను తలపించే, అమ్మను మరిపించే మా అంగన్వాడి కేంద్రం" అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ కృష్ణవేణి ,చైల్డ్ కేసు వర్కర్ లక్ష్మి , ఐజా పట్టణ అంగన్వాడి టీచర్లు, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరంపై చీతా ఫోర్స్ మెరుపు దాడి

**-9 మంది పేకాట రాయుళ్లు పట్టివేత..**

**-వాహనాలు,నగదు,మొబైల్ ఫోన్లు స్వాధీనం**



**ఆర్మూర్,మే 30 (సామాజిక తెలంగాణ):** నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య,ఐపీఎస్., ఆదేశాల మేరకు సీసీఎస్ ఏసీపీ మస్తాన్ అలీ ఆధ్వర్యంలో చీతా ఫోర్స్ సిబ్బంది అక్రమ కార్యకలాపాల నిర్మూలనలో భాగంగా శనివారం ఆర్మూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మంతెన గ్రామంలో మెరుపు దాడి నిర్వహించారు. విశ్వసనీయ సమాచారం మేరకు మంతెన గ్రామంలోని గురడి కాపు సంఘం భవనంలో కొందరు వ్యక్తులు అక్రమంగా పేకాట నిర్వహిస్తున్నట్లు తెలుసుకున్న చీతా ఫోర్స్ బృందం వెంటనే అక్కడికి చేరుకొని ఆకస్మికంగా తనిఖీలు చేపట్టింది. పోలీసులు దాడి నిర్వహించిన సమయంలో పలువురు వ్యక్తులు పేకాట ఆడుతూ పట్టుబడ్డారు. ఈ దాడిలో మొత్తం 9 మంది పేకాట రాయుళ్లను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి 10 మొబైల్ ఫోన్లు,3 కార్లు ,1 మోటార్ సైకిల్ రూ. 4,880 నగదును స్వాధీనం చేసుకున్నారు.స్వాధీనం చేసుకున్న నగదు, వాహనాలు,మొబైల్ ఫోన్లు నిందితులను తదుపరి విచారణ చట్టపరమైన చర్యల నిమిత్తం ఆర్మూర్ పోలీస్ స్టేషన్ ఎస్హెచ్వోకు అప్పగించారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ పేకాట,జూదం వంటి అక్రమ కార్యకలాపాలు కుటుంబాలను ఆర్థికంగా దెబ్బతీయడంతో పాటు సామాజిక శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తాయని పేర్కొన్నారు. ఇటువంటి కార్యకలాపాలను పూర్తిగా అరికట్టేందుకు నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ప్రత్యేక నిఘా కొనసాగుతోందని తెలిపారు. అక్రమ పేకాట, జూదం, మద్యం, మాదకద్రవ్యాలు మరియు ఇతర చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు తమ ప్రాంతాల్లో ఇలాంటి కార్యకలాపాలు జరుగుతున్నట్లు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించి శాంతిభద్రతల పరిరక్షణలో భాగస్వాములు కావాలని కోరారు.

# వరి ధాన్యం ప్రక్రియ నిబంధనల ప్రకారం చేపట్టాలి

**-మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మందమర్రి మే 30: (సామాజిక తెలంగాణ):** రైతు సంక్షేమంలో ప్రభుత్వం చేపట్టిన కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు,నిల్వ, రవాణా ప్రక్రియలను నిబంధనల ప్రకారం సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.శనివారం జిల్లా కేంద్రంలోని ఎ సి సి ప్రాంతంలో గల హనుమాన్ రైస్ మిల్లును సందర్శించి ధాన్యం దిగుమతి,నిల్వ ప్రక్రియలను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దాన్యం నిల్వ, తరలింపులో ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని,రైతులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా చర్యలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు .ప్రభుత్వం నిర్దేశిత సమయానికి అనుగుణంగా ధాన్యం ప్రక్రియను వేగవంతం చేయాలని, లక్ష్యాలను త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. మందమర్రి మండల కేంద్రంలోని శ్రీ వాసవి, అంబికా సాయి,సప్తగిరి రైస్ మిల్లులతో పాటు సారంగపల్లి,పొన్నారం గ్రామాలలో గల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల తహసిల్దార్ సతీష్ కుమార్ తో కలిసి సందర్శించి ధాన్యం కొనుగోలు,నిల్వ, ధాన్యం దిగుమతి,సి ఎం ఆర్ ప్రక్రియలను పరిశీలించారు.రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందని, కొనుగోలు ప్రక్రియను



ఎలాంటి అవాంతరాలు లేకుండా పారదర్శకంగా, వేగంగా నిర్వహించాలని తెలిపారు. ఈ క్రమంలో కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు త్రాగునీరు, నీడ సౌకర్యాలు కల్పించడంతో పాటు గోనె సంచులు, టార్పాలిన్ కవర్లు, తూకం యంత్రాలు,ప్యాడీ క్లీనర్లను అందుబాటులో ఉంచాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నుండి వచ్చిన ధాన్యాన్ని గోదాములలో నిల్వ చేయాలని తెలిపారు. కొనుగోలు చేసి తరలించిన మొక్కజొన్నలను సైతం గోదాములలో నిలువ చేయాలని తెలిపారు. అనంతరం నస్పూర్ మండలంలో గల స్టేట్ వేర్ హౌస్ కార్పొరేషన్ గోదామును మండల తహసిల్దార్ సంతోష్ కుమార్ తో కలిసి సందర్శించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు.
ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జహీరాబాద్- బీదర్ రహదారిపై ప్రమాదాలకు బాధ్యత ఎవరిది

**-రోడ్డు విస్తరణలో ప్రభుత్వ వైఫల్యం.**
**-ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వై. నరోత్తం.**



జహీరాబాద్ సామాజిక తెలంగాణ ప్రతినిధి మే 30
జహీరాబాద్ – బీదర్ ప్రధాన రహదారి పూర్తిగా అధ్వాన్న పరిస్థితిలో ఉన్నది గుంతలు ఏర్పడి ప్రయాణం నరకంగా మారింది,తరచూ ప్రమాదాలు జరుగుతూ అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నా రనీ ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వై . నరోత్తం ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. గతంలో ఈ రహదారిని విస్తరించి నాలుగు లేన్లుగా అభివృద్ధి చేస్తామని, పెరుగుతున్న ట్రాఫిక్‌కు అనుగుణంగా ఆధునీకరిస్తామని ప్రభుత్వం ప్రజలకు హామీలు ఇచ్చింది అయితే ఆ హామీలు నేటికీ అమలు కాకపోవడానికి కారణం ఏమిటి జహీరాబాద్ పారిశ్రామిక ప్రాంతం,తెలంగాణ – కర్ణాటక రాష్ట్రాల మధ్య వాణిజ్య రవాణాకు ఈ రహదారి కీలకమైనది,ప్రతిరోజూ ఈ రోడ్డుపై వేలాది వాహనాల్లో ప్రజలు ప్రయాణిస్తున్నప్పటికీ అభివృద్ధి పనులు మాత్రం ముందుకు సాగకపోవడం ప్రభుత్వాల వైఫల్యానికి నిదర్శన మన్నారు. రోడ్డు విస్తరణకు సంబంధించిన ప్రతిపాదనలు ఎక్కడ ఆగిపోయాయి నిధుల కొరతా అధికారుల నిర్లక్ష్యమా లేక ప్రజల సమస్యల పట్ల పాలకుల ఉదాసీనతా ప్రతిరోజూ ప్రమాదాలు జరుగుతుంటే,ప్రాణనష్టం సంభవిస్తుంటే సంబంధిత శాఖలు అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు ప్రభుత్వాలు మౌనంగా ఉండడం బాధాకరం ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి జహీరాబాద్ – బీదర్ రహదారి విస్తరణ పనులకు స్పష్టమైన కాలపట్టిక ప్రకటించి,తక్షణ మరమ్మతులు చేపట్టి ప్రమాదాలను నివారించాలని డిమాండ్. లేకపోతే ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహించి ఈ సమస్యను రాష్ట్ర, జాతీయ స్థాయిలో తీసుకెళ్తామని హెచ్చరించారు."హామీలు ఇవ్వడం కాదు, వాటిని అమలు చేయడం పాలకుల బాధ్యత. రహదారి అభివృద్ధిలో జరిగిన జాప్యానికి, ప్రజల ప్రాణనష్టానికి బాధ్యులెవరో ప్రజలు గుర్తించాలి .

# ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ



జగిత్యాల సామాజిక తెలంగాణ జిల్లా ప్రతినిధి
కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, విజేత దంపతుల వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం మెట్‌పల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, జువ్వాడి కృష్ణారావు, విజేత దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలోని పేద రోగులకు పండ్లు పంపిణీ చెయ్యడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలాల వెంకట్‌రెడ్డి, మెట్‌పల్లి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జెట్టి లక్ష్మణ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూస రాజేశ్వర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పురుషోత్తం షేక్ మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బిజెపి ప్రభుత్వం పెంచిన పెట్రోలు,డీజిల్,గ్యాస్ ధరలను తగ్గించాలి




ఆర్మూర్,మే 30 (సామాజిక తెలంగాణ):
సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా జాతీయ కమిటీ పిలుపులో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆర్మూర్ సంయుక్త మండలాల కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఆర్మూర్ పట్టణ కేంద్రంలోని కుమార్ నారాయణ భవన్ నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు సైకిల్ మోటార్లు,ఆటోలను తోసుకుంటూ ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి బి.దేవరం నాయకులు ముత్తన్న మాట్లాడుతూ,బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 12 సంవత్సరాల నుండి పేద ప్రజల మీద మధ్యతరగతి ప్రజల మీద పెట్రోలు ,డీజీలు, గ్యాస్ నిత్యవసర వస్తువులు పై ఛార్జీలు,రైల్వే చార్జీలు, విమానా చార్జీలు,ఆరోగ్యానికి సంబంధించిన మందులు, కిరాణా ,వ్యవసాయ పంటలకు సంబంధించిన ఫెర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ వంటి ధరలు పెంచే పేదలు మధ్యతరగతి వర్గాల మీద భారాలు మోపటం నరేంద్ర మోడీ దుర్మార్గమైన పరిపాలనకు నిదర్శనమని విమర్శించారు.విశ్వ గురువుగా చెప్పుకుంటూ ప్రజలను హింసించడం, మానసికంగా వేధించటం ప్రజల జీవితాలను నరకయాతనగా మార్చటం ఏ మేరకు సమంజసమైనదని ఆయన ప్రశ్నించారు.నరేంద్ర మోడీ బిజెపి ఆర్ఎస్ఎస్ ప్రభుత్వం అధికారులకు వచ్చిన తర్వాత స్వదేశీ, విదేశీ బహుళ జాతి కంపెనీల ప్రయోజనాల కోసం లాభాల కోసం పాటుపడుతున్నారని, ప్రజలను గాలికి వదిలేసినారని ఆయన విమర్శించారు.ప్రజలు కేంద్ర బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజా వ్యతిరేక విధానాల మీద ఉద్యమిస్తుంటే, మతోన్మాదాన్ని, అల్లర్లను రెచ్చగొట్టి ప్రజా సమస్యలను పక్కదారి పట్టిస్తున్నారని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తన ప్రజా వ్యతిరేక విధానాలను మానుకోకుంటే భవిష్యత్తులో ప్రజల చేత తిరస్కరించబడతారని ఆయన హెచ్చరించారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీ అమలు చేస్తామని చిలుక పలుకులు పలికి నేడు ఆచరణలో ప్రజలకు పథకాలను అమలు చేయడంలో విఫలమయ్యారని విమర్శించారు. ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం నిరుపేదలకు అందలేదని ఆరోపించారు.పారదర్శకంగా నిరుపేదలైన అర్హులందరకు రెండవ దశలో ఇందిరమ్మ ఇండ్లను అందించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా ఆర్మూర్ సబ్ డివిజన్ కార్యదర్శి బి.కిషన్ నాయకులు గంగాధర్, ఏపి.గంగారం,జె .శేఖర్ ఈ.రమేష్,ఏ.సాయిలు, జి .పద్మ ,లక్ష్మి ,ప్రజా సంఘాల నాయకులు ఏ.లింబాద్రి, పోషన్న, నాగన్న , రవి గౌడ్ ,యూసఫ్ ,డి. గంగాధర్ ,డి .నిఖిల్ ,బి. రవి, రాజు ,సిద్ధార్థ, వినోద్ ,రేవంత్, ప్రణయ్, తరుణ్, నరేష్, రవి, పి.సంధ్యా, రాణి తదితరులు పాల్గొన్నారు.

# పౌనూర్-శివ్వారం జీపీల్లో ఎంపీఓ శ్రీపతి బాపురావు ఆకస్మిక పర్యటన

**- పారిశుధ్యమెరుగుదలకు కీలక ఆదేశాలు.**
**- జూన్2లోగా ఇందిరమ్మ గృహప్రవేశాలు.**





మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 30, (సామాజిక తెలంగాణ):
జైపూర్ మండల పంచాయతీ అధికారి శ్రీపతి బాపురావు శనివారం పౌనూర్–శివ్వారం గ్రామపంచాయతీల్లో ఆకస్మికంగా పర్యటించి పలు అభివృద్ధిపనులను సమీక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామాభివృద్ధికి పారిశుధ్యమే ప్రధానమని, తడిచెత్త–పొడిచెత్తను తప్పనిసరిగా వేర్వేరుగా సేకరించాలని సూచించారు. ప్రధానరహదారులు, మురుగుకాలువలను నిత్యం పరిశుభ్రంగా ఉంచాలని, గ్రామపరిధిలో ప్లాస్టిక్‌కవర్లు, ప్లాస్టిక్‌వ్యర్థాలు కనిపించకుండా పటిష్టచర్యలు తీసుకోవాలని పంచాయతీకార్యదర్శులను ఆదేశించారు. జల్‌సంచయ్ జల్‌భాగీదారి సర్వేలో భాగంగా ఇంటింటికీ తిరుగుతూ వాటర్‌హార్వెస్టింగ్ నిర్మాణాలను మొబైల్‌యాప్‌లో నమోదుచేస్తున్న తీరును పరిశీలించి, సర్వేప్రక్రియను వేగవంతంచేయాలని సూచించారు. తాగునీటిసరఫరాకు ఎలాంటి అంతరాయం కలగకుండా చూడాలని స్పష్టంచేశారు. నిర్మాణదశలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను సందర్శించి జూన్2వ తేదీలోగా గృహప్రవేశాలకు సిద్ధంచేయాలని లబ్ధిదారులకు సూచించారు. అనంతరం గ్రామపంచాయతీ రికార్డులను తనిఖీచేశారు. ఈ కార్యక్రమంలో పౌనూర్–శివ్వారం సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు భాస్కర్, ప్రవీణ్, గ్రామ పంచాయతీల సిబ్బంది, గ్రామప్రజలు పాల్గొన్నారు.

# నీటిని బ్రతుకనిద్దాం - భావితరాలకు బ్రతుకునిద్దాం


**-నల్లగొండ జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి (DRDO) శ్రీ వై. శేఖర్ రెడ్డి**





సామాజిక తెలంగాణ/నాంపల్లి:–
నాంపల్లి గ్రామంలో ఘనంగా జలసంజయ్ జన్ భాగీదారి కళాజాత కార్యక్రమంల ఉపాధి హామీ నిధులను సద్వినియోగం చేసుకోవాలి DRDO పిడి శేఖర్ రెడ్డి అన్నారు. "నీటిని బ్రతుకనిద్దాం.. భావితరాలకు బ్రతుకునిద్దాం" అనే నినాదంతో ప్రతి ఒక్కరూ నీటి సంరక్షణకు నడుం బిగించాలని నల్లగొండ జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి (DRDO PD) శ్రీ వై. శేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం నాడు నాంపల్లి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన 'జలసంజయ్ జన్ భాగీదారి' కళాజాత కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ వై. శేఖర్ రెడ్డి మాట్లాడుతూ, వర్షపు నీటిని వృథా చేయకుండా భూగర్భ జలాలను పెంచేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలన్నారు. ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టే వివిధ నీటి సంరక్షణ పనులను రైతులు, కూలీలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇంటింటా ఇంకుడు గుంతలు ప్రతి ఇంటి పరిధిలో తప్పనిసరిగా ఇంకుడు గుంతను నిర్మించుకోవాలి. ఇంటి పైకప్పుపై పడే వర్షపు నీటిని భద్రపరుచుకోవాలి.
బోర్వెల్ రీఛార్జ్: రైతులు తమ పొలాల్లో ఉన్న బోర్ల వద్ద 'బోర్వెల్ రీఛార్జ్ స్ట్రక్చర్'లను నిర్మించుకోవాలి. భూసార, నీటి సంరక్షణ: వ్యవసాయ భూముల్లో వాలుకు అడ్డంగా మట్టి కట్టలు వేసుకోవాలి. అలాగే రైతు పొలాల్లో ఫామ్ పాండ్స్ (పంటకుంటలు) నిర్మించుకోవాలి. చెరువుల పూడికతీత: ఉపాధి హామీ కింద చెరువుల్లో పూడికతీత పనులు జరుగుతున్నాయి. ఈ పూడిక మట్టిని రైతులు తమ పొలాలకు తరలించుకోవడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చు. గుట్టల చుట్టూ కందకాలు తవ్వి నీటిని నిల్వ చేయాలి. ఉపాధి హామీతో పండ్లతోటల పెంపకం: చిన్న, సన్నకారు రైతులు పండ్లతోటల పెంపకం చేపట్టాలి. మొక్కలు నాటడానికి గుంతలు తీయడం, మొక్కల కొనుగోలుతో పాటు.. వాటి నిర్వహణ కోసం మూడు సంవత్సరాల వరకు ప్రతి నెల ఉపాధి హామీ నిధుల ద్వారా డబ్బులు చెల్లించడం జరుగుతుంది. మహిళా సాధికారత: మహిళలు తప్పకుండా పొదుపు అలవాటు చేసుకోవాలి. గ్రామంలో మంజూరైన మహిళా సమాఖ్య (సంఘం) కార్యాలయాల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలి. అని తెలిపారు. ఈ కళాజాత కార్యక్రమంలో కళాకారులు నీటి సంరక్షణ, ఉపాధి హామీ పథకంపై ఆటపాటలతో ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో నాంపల్లి ఎంపీడీవో పి.వి.ఎస్.ఆర్.కె శర్మ, స్థానిక సర్పంచ్ నక్క చంద్రశేఖర్, ఏపీవో గుంటుక వెంకటేశం, ఈసీ లింగయ్య, కళాజాత బృందం లీడర్ వేముల పుష్ప, పంచాయతీ కార్యదర్శి శ్రీను, టెక్నికల్ అసిస్టెంట్లు భాస్కర్, గోపాల్, నాగయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ (మేట్) రాజకుమార్, ఉపాధి హామీ కూలీలు, మహిళా సంఘాల సభ్యులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కాలేజీ శాశ్వత భవనానికి చర్యలు ముమ్మారం



మక్తల్ మే 30 (సామాజిక తెలంగాణ)
మక్తల్ పట్టణంలో డిగ్రీ కాలేజీ శాశ్వత భవనానికి అధికారులు సర్వం సిద్ధం చేస్తున్నారు. రాష్ట్ర మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు పంచాయతీరాజ్ అధికారులు బస్టాండ్ సమీపంలోని ఇరిగేషన్ కార్యాలయం వద్ద పూర్తిగా కొలతలు తీసుకొని ఆవరణ స్థలం ఇతర అన్ని సదుపాయాలను పరిశీలించారు దీంతోపాటు డిగ్రీ కాలేజీ భవనం నుంచి శాశ్వత దారి కోసం స్థల పరిశీలన చేపట్టారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాల శాశ్వత భవనం కోసం మంత్రి వాకిటి శ్రీహరి ఇరిగేషన్ కార్యాలయ ఆవరణలో ప్రతిపాదించారని అక్కడ ఇరిగేషన్ కార్యాలయాన్ని మరో చోటుకు తరలించి బస్టాండ్ సమీపంలో ఒక డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తే విద్యార్థులకు పూర్తి అనుకూలంగా ఉంటుందని ప్రతిపాదించారని అన్నారు రాబోయే రోజుల్లో డిగ్రీ కాలేజ్ తోపాటు పీజీ కాలేజ్ సైతం ఏర్పాటు చేసే అవకాశం ఉందని అందుకు తగినట్లుగా ఒకసారి భవన నిర్మాణాలు చేపట్టే విధంగా చర్యల రూపొందించినట్లు తెలిపారు డిగ్రీ కాలేజీ శాశ్వత భవన స్థలం పరిశీలించిన వారిలో పీఆర్ ఏఈ అరుణ్ మార్కెట్ వైస్ చైర్మన్ గణేష్ కుమార్ కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ రవి కుమార్ కోఆప్షన్ నెంబర్ వల్లంపల్లి లక్ష్మణ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శాలం తదితరులు పాల్గొన్నారు

# రైతుల పట్ల కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి

**-వాసిపాక ముత్తిలింగం రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు -నాంపల్లి చంద్రమౌళి**



సామాజిక తెలంగాణ/నాంపల్లి:- కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి వాసిపాక ముత్తిలింగం ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి ఎస్కేయం జాతీయ కమిటీ పిలుపులో భాగంగా రైతు పండించిన పంటకు మద్దతు ధర చట్టాన్ని పార్లమెంట్లో చేయాలని జస్టిస్ జేపీ గోషి, స్వామినాథన్ సిఫారసులను అమలు చేయాలని నిరసన తెలుపుతూ. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎన్నికల ముందు రైతుల ఇచ్చిన వాగ్దానాలను మరిచిపోయి మూడోసారి గద్దెనెక్కిన బిజెపి ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని మండిపడ్డారు. ఎస్కేమ్ జాతీయ కమిటీ ఆధ్వర్యంలో 13 నెలలు రైతులు తమ హక్కుల కోసం, పండించిన పంటకు మద్దతు ధరను చెల్లించాలని పార్లమెంటులో చట్టం చేయాలని ధర్నాలు నిర్వహించినా విషయాలను గుర్తు చేశారు. ఆరోజున బిజెపి ప్రభుత్వం రైతు ధర్నాకు భయపడి రైతు వ్యతిరేక చట్టాలను ఉపసంహరించుకుంటున్నామని చెప్పి మళ్ళీ మూడోసారి గద్దెనెక్కి ఆ చట్టాలను అమలు చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం వైఖరి స్పష్టం అవుతుందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ అధ్యక్షుడు కోమ్ము లక్ష్మయ్య ,రాములు, వెంకటయ్య ముఖేష్ సైదులు తదితరులు పాల్గొన్నారు

## వివోఏ ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి -బిఆర్టిడబల్యు



సామాజిక తెలంగాణ/నాంపల్లి:- మండల కేంద్రంలో గత 13 రోజులుగా ఖూూ లు చేపడుతున్న సమ్మెకు మద్దతు తెలిపిన బిఆర్ఎస్ పార్టీ అనుబంధ కార్మిక సంఘం నాయకులు. ఈ సందర్భంగా బాషిపాక రామన్న మాట్లాడుతూ వివోఏ లా న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ, వివోఏ లకు కనీస వేతనం 20000 వేలు ఇవ్వాలని, సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి, HR పాలసీ వర్తింపజేయాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి CC లుగా పదోన్నతులు కల్పించాలని, అలాగే సాధారణ ఆరోగ్య భీమా కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పట్టణ సర్పంచ్ నక్క చంద్రశేఖర్ సర్పంచులు కడారి శ్రీశైలం యాదవ్, నడింపల్లి యాదయ్య, నాయకులు సర్దార్ నాయక్, కర్నే యాదయ్య, మేకల దేవేందర్, నాంపల్లి సంజీవ, గౌరు కిరణ్, పచ్చిపాల ఆంజనేయులు, గంజి సంజీవ. హనుమంతు, మరియు వివోఏలు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులు అందరికీ,అక్రిడేషన్ కార్డ్ ఇవ్వాలని డిమాండ్ చేసిన సీనియర్ పాత్రికేయుడు కనుకుంట్ల రమేష్



మే సామాజిక తెలంగాణ గోదావరిఖని న్యూస్ చిన్న పత్రికలకు సంబంధించి ఆర్ ఎన్ ఐ,(ఎం-ప్యానెల్ ), లిస్టులో ఉన్న అక్రిడేషన్ కార్డ్స్ ఇవ్వకపోవడం చాలా బాధాకరం పెద్దపెల్లి జిల్లా అక్రిడేషన్ కమిటీ చైర్మన్గా ఉన్నటువంటి పెద్దపల్లి జిల్లా కలెక్టర్, అలాగే డి పి ఆర్ ఓ గార్లు,చిన్న పత్రికల్లో పనిచేస్తున్నటువంటి, అర్హత కలిగి అప్లై చేసుకున్న ప్రతి ఒక్క విలేఖరికి అక్రిడేషన్ కార్డు మంజూరు చేయాలని కోరడం జరిగింది. (ఎం ప్యానల్ ) లిస్ట్ లో ఉండి కూడా అక్రిడేషన్ కార్డు మంజూరు కాలేక చాలా ఇబ్బందులు పడుతున్న,చిన్న పత్రికల విలేకరుల సమస్యలను పరిష్కరించి తగిన న్యాయం చేయాలని అలాగే ఇతర జిల్లాలలో ఇవే పత్రికల ద్వారా అప్లై చేసుకున్నటువంటి వారికి ఆయా జిల్లాలలో కార్డ్స్ మంజూరు చేయడం జరిగింది. కానీ మన జిల్లాలో మాత్రం ఇంకా అలాంటి ప్రక్రియ ఏమీ జరగడం లేదని, డి పి ఆర్ ఓ గారు తగిన విధంగా స్పందించి ఈ యొక్క సమస్యని త్వరగా, పరిష్కరించాలని ఈ సందర్భంగా సీనియర్ పాత్రికేయులు కనుకుంట్ల రమేష్, కోరడం జరిగింది.

# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మహిళలకు కుట్టు మిషన్లు మరియు పురుషులకు ఐరన్ బాక్స్‌లు పంపిణీ

**-ఆర్మూర్ రోటరీ క్లబ్ ను అభినందించిన ముఖ్య అతిథి ఆర్.డి.ఓ రాజేంద్రప్రసాద్ మరియు 3150 రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్**







(సామాజిక తెలంగాణ ఆర్మూర్ ప్రతినిధి/ మే 30) నిజామాబాద్ పట్టణంలోని అభ్యాస పాఠశాల నందు రోటరీ క్లబ్ ఆఫ్ ఆర్మూర్, హైదరాబాద్ జూబ్లీ మరియు రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ జేమ్స్ లు సంయుక్తంగా నిర్వహించిన ๒60 కుట్టు మిషన్లు పంపిణీ కార్యక్రమంలో భాగంగా రోటరీ క్లబ్ ఆర్మూర్ సభ్యులు స్పాన్సర్ చేసిన ఏడు కుట్టుమిషన్లను ఏడుగురు మహిళలకు దోమతి హేమలత, శివరాజ్ భారతి, వసంత గెంటల సంధ్య, తలారి సారిక, కమల, శ్రీనిధి, మరియు గ్యాస్ తో పని చేసే నాలుగు ఇస్త్రీ పెట్టెలను నలుగురు పురుష సభ్యులు శంకర్, ధరంపురి, శేఖర్ గంగాధర్ లకు పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నిజామాబాద్ ఆర్.డి.ఓ శ్రీ రాజేంద్రప్రసాద్ మరియు 3150 డిస్ట్రిక్ గవర్నర్ రొటీరియల్ రాంప్రసాద్ మాట్లాడుతూ మహిళలు ఆర్థిక స్వాలంబన కొరకు ఉద్దేశించబడిన కుట్టు మిషన్లను మరియు ఇస్త్రీ పెట్టెలను సక్రమంగా ఉపయోగించుకొని మీ కుటుంబ ఆర్థిక పరిస్థితులు చక్కదిద్దుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ రోటరీ సభ్యులతో పాటు పాస్ట్ అసిస్టెంట్ గవర్నర్ నూకలు విజయసారథి, చరణ్ రెడ్డి పాస్ట్ ప్రెసిడెంట్ పుష్పకరావు, సెక్రటరీ ఖాందేశ్ సత్యం, ప్రాజెక్టు చైర్మన్ వన్నెల్ దేవి రాము, శశిధర్ మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# కేసుపల్లిలో విద్యుత్ గత కొన్ని రోజులు నుండి అంతరాయం ప్రజల ఇబ్బందులు



ఏన్కూర్ (ఖమ్మం ప్రతినిధిబ్యూరో జె పి న్) మే 31 (సామాజిక తెలంగాణ న్యూస్) : ఏన్కూర్ మండలంలోని కేసుపల్లి గ్రామంలో గత రెండు రోజుల నుంచి కరెంటు రావట్లేదని కేసుపల్లి గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నామని ఆ ఊరిలో ఉన్నటువంటి ప్రజలు గ్రామ పెద్దలు సిఎండి రెండు రోజుల నుంచి కరెంటు సరఫరా లేని విషయం గురించి కి వినతి పత్రాన్ని అందజేశారు వివరాలలోకి వెళితే కథ కొన్ని రోజుల నుంచి ఏనుకూరు మండలం కేసుపల్లి గ్రామంలో కరెంటు నాక అనేకమంది ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు వాటర్ ప్రాబ్లంతో ఎండాకాలం చిన్న పిల్లలు కరెంటు లేక దోమలు కుట్టడం విష జ్వరాలు వలన అనేకమైనటువంటి ఇబ్బందులకు గురవుతున్న విషయాన్ని ప్రజలు ఏనుకూరులో ఉన్నటువంటి ఎన్టిపిసిఎల్ అధికారులకు విద్యుత్ అధికారులకు ఏడి మరియు ఎస్సీఇ కు తెలియజేయగా వాళ్లు తమకు పట్టనట్టుగా నిర్లక్ష్యమైన సమాధానాలు చెప్పి భయాందోళనలకు గురి చేస్తున్నారు అనగా సిబ్బంది ఉన్నా కూడా మా వద్ద సిబ్బంది లేదు మేము ఏమీ చేయలేము అంటూ పరిజలకు నిర్లక్ష్యంగా సమాధానం తో కరెంటు ఇవ్వకుండా ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ప్రజలు ఆవేదన చెందుతున్నారు విద్యుత్ విషయంలో ఇంత నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఏనుకూరు మండలంలో రోడ్డు ఎక్స్టెన్షియన్లో తొలగించినటువంటి మీటర్లు ఎలా ఇస్తున్నారు గవర్నమెంట్ కలెక్టర్ ఆఫీస్ ఆదేశానుసారంగా రోడ్డు ఎక్స్టెన్షన్ చేసినప్పుడు తాత్కాలికంగా రోడ్లపై పెట్టుకున్నటువంటి పేపర్లను తొలగించిన మరల ఆ మీటర్లను దాన్ని ఎలా ఇచ్చారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు లైన్ ఇన్స్పెక్టర్ విద్యుత్ నియమా నిబంధనలు మరియు (లీగల్. ఇల్లీగల్ ) లీగల్ అనగా విద్యుత్ లో గవర్నమెంట్ నియమ నిబంధనలు పాటించి ఎంతవరకు సర్వీస్ వైర్ ఇవ్వాలి ఎన్ని మీటర్ల వరకు ఫోల్లు వేయాలి అనే నియమ నిబంధనలు పాటించకుండా తమకు ఇష్టం వచ్చినవారికి ఫార్మాలిటీస్ ఉంటే చాలు ప్రభుత్వ నియమ నిబంధన ప్రకారం వేయాల్సినటువంటి విద్యుత్ ఫోల్లు సర్వీస్వైర్ ఇవ్వాల్సిన లిమిట్స్ దాటి ఎన్నో ఇల్లీగల్ గా వేసినటువంటి సందర్భంలు ఉన్నాయని ప్రజలు తెలియజేస్తున్నారు కొన్ని గ్రామాలకు కరెంటు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని ప్రజల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు కేసుపల్లిలో రాము నాగ కే మధు టి కోటయ్య మేడ కోటయ్య నరేష్ రాము సిహెచ్ నరసింహారావు సిహెచ్ నాగేశ్వరరావు సిహెచ్ భద్రమ్మ ఏ రాధాకృష్ణ డి శ్రీనివాసరావు రామారావు నరసింహారావు రాయల పుల్లయ్య మేడ రమేష్ ఈ వెంకట్రావు యం హాయ్ తమ రాజు కే వెంకటయ్య కేసుపల్లిలో గ్రామ ప్రజలు రెండు మూడు రోజుల నుంచి ఇవ్వడం లేదు అనే విద్యుత్ సమస్యలపై ఉన్నతాధికారులైన సీఎండీ గారికి వినతిపత్రం ఇచ్చినారు మరియు (ప్రెస్ నోట్) కూడా ప్రజలు ఇచ్చారు

## అంజిబాబు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ గుమ్మడి కిరణ్ జన్మదిన వేడుకలు

**-శుభాకాంక్షలు తెలిపిన స్నేహితులు, స్థానికులు.**




కూకట్పల్లి :సామాజిక తెలంగాణ. కూకట్పల్లి నియోజకవర్గం బాలాజీ నగర్ లోని గుమ్మడి రాజలింగం ఫౌండేషన్, శ్రేష్ట ఐ క్లినిక్ అధినేత డాక్టర్ గుమ్మడి కిరణ్ జన్మదిన వేడుకలు అంజిబాబు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. శ్రేష్ట ఐ క్లినిక్ లో జరిగిన వేడుకలో మిత్రుల సమక్షంలో కిరణ్ కేక్ కట్ చేశారు. మిత్రులు, స్థానికులు డాక్టర్ కిరణ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను సత్కరించ్చారు. ఈ వేడుకలో అంజిబాబు ఫౌండేషన్ ఫౌండర్ ఢ సీఈవో నాగుల ఆంజనేయులు (అంజిబాబు). ఏబీఎన్ ఆంధ్రజ్యోతి సీనియర్ జర్నలిస్ట్ ఎస్. కళ్యాణ్, హైకోర్టు అడ్వకేట్, కవి, రచయిత కొండూరి కోటిబాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిధులకు డాక్టర్ కిరణ్ జ్ఞాపికలు అందచేశారు. తనకు శుభాకాంక్షలు చెప్పిన మిత్రులు, స్థానికులకు డాక్టర్ కిరణ్ ధన్యవాదములు తెలిపారు.

## క్లబ్ గల్లీలో మురికి నీళ్ల సమస్యను పరిష్కారం చేయాలనీ బి ఆర్ ఎస్ డిమాండ్




భువనగిరి, మే 30 సామాజిక తెలంగాణ భువనగిరి,పట్టణం లోని కోర్టు వెనక క్లబ్ గల్లీ లో రోడ్డు సమస్య ను,పరిష్కారం చేయాలనీ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు . పరిశీలించారు .ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్ మరియు 30,వ వార్డు కౌన్సిలర్,ఖాజా అజీమొద్దిన్ మాట్లాడుతూ గత ఏండ్ల నుండి,క్లబ్ గల్లీ లో రోడ్డు సరిగ్గా లేదని వర్షం వస్తే మ్యాన్ హోల్ ల నుండి మురికి నీరు,మొత్తం బయటకు వచ్చి ప్రజలు వెళ్లలేని పరిస్థితి ఏర్పడిందని అన్నారు.అదే విధంగా ఇక్కడ 30,మరియు31,32,మరియు ఇతర వార్డుల ప్రజలు ఇదే రోడ్డు నుండి వెళ్ళాలి.ఇక్కడ పాఠశాల లు కళాశాల లు ఉన్నాయి విద్యార్థులు కానీ సామాన్య ప్రజలు కానీ వెళ్లాలంటే చాలా తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొవలసిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు.కావున మున్సి పాలిటీ కమిషనర్ వెంటనే స్పందించి ఇట్టి రోడ్డు సమస్యకు,శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేసారు. లేనిపక్షం లో బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని ప్రభు త్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో నాయకులు ఎండీ నయీమ్,ఎండీ నాజిమ్ మోత్కూపల్లి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# పెట్రో ధరల పెంపును ఉపసంహరించుకోవాలి

**- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అధనపు కలెక్టర్ డి.విజయేంద్ర రెడ్డి గారికి సమర్పించిన మెమోరాండం.**

**- అకాల వర్షాల వల్ల నష్ట పోయిన రైతాంగాన్ని అన్నివిధాలా ఆదుకోవాలని ఇఫ్టూ షేక్ షావలి, పిఓడబ్ల్యు(విముక్తి)పెర్క సునీత డిమాండ్.**






**జవహర్ నగర్ సామాజిక తెలంగాణ.** అంతర్జాతీయంగా ఆయిల్ ముడి చమురు ధరలు తగ్గినప్పటికీ, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నెలలో 4 సార్లు పెట్రోల్, డీజిల్ ధరలను పెంచడాన్ని మరియు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతాంగం పట్ల అనుసరిస్తున్న నిర్లక్ష్య ధోరణిని సిపిఐ(ఎం.ఎల్) చంద్రపుల్లారెడ్డి పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి షేక్ షావలి, పిఓడబ్ల్యు(విముక్తి) సెంట్రల్ ఆర్గనైజింగ్ కమిటీ కార్యదర్శి పెర్క సునీత తీవ్రంగా ఖండించారు. మే-25 నుండి 30 వరకు రెండు తెలుగు రాష్ట్రాల్లో పెట్రో ధరల పెంపుపై మరియు ఆకాల వర్షాల వలన నష్టపోయిన రైతాంగాన్ని అన్నివిధాలా ఆదుకోవాలని సిపిఐ(ఎం.ఎల్) చంద్రపుల్లారెడ్డి పార్టీ కేంద్ర కమిటీ ఇచ్చిన పిలుపులో బాగంగా మే-30, 2026, శనివారం రోజు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలేక్టర్ కార్యాలయంలో సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా అధనపు కలేక్టర్ పేషీ డి.విజయేందర్ రెడ్డిగారిని కలిసి సమస్యలను వివరించడం జరిగింది. గత 12 సంవత్సరాలుగా ముడి చమురు ధరలు తగ్గినప్పుడు పెట్రో ధరలు తగ్గించాల్సింది పోయి, యుద్ధం భూచిని చూపి పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలు పెంచడాన్ని తీవ్రంగా ఆక్షేపించారు. రోజురోజుకు ఆకాశాన్ని తాకిన నిత్యవసరాల ధరలతో తల్లడిల్లుతున్న సామాన్య పేద,మధ్యతరగతి ప్రజానీకంపై మరోసారి పెట్రో ధరలు పెంచడానికి సిద్ధపడిన కేంద్ర ప్రభుత్వ అప్రజాస్వామిక, ప్రజావ్యతిరేక చర్యలను తీవ్రంగా ఖండించాలని కోరారు. ప్రజల నడ్డివిరిచే దుర్మార్గమైన రాజకీయ విధానాలు దేశాన్ని, దేశ ప్రజలను బడా కార్పొరేట్ సంస్థల దోపిడీకి తాకట్టుపెట్టడమేనని మండిపడ్డారు. ఒకవైపు నిరుద్యోగం, ఆకలి, దారిద్ర్యం, ఆత్మహత్యలకు గురౌతున్న ప్రజలకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించాల్సి ఉండగా, అందుకు విరుద్ధంగా త్యాగాలకు సిద్దపడాలని ప్రదాని నరేంద్రమోదీ సిగ్గుఎగ్గు లేకుండా ప్రకటించడాన్ని తప్పుపట్టారు. మరోవైపు ప్రజలపై ద్రవ్యోల్బణం బారాన్ని నెట్టి, రూపాయి పతనానికి కారణమైన కేంద్ర ప్రభుత్వం అన్నిరంగాలను తీవ్ర సంక్షోభంలోకి నెట్టివేశారని అన్నారు. చిన్న, పెద్ద పరిశ్రమలు మూతపడి కార్మికులు వీధిన పడ్డారని, ఏ.ఐ.తో సాఫ్ట్ వేర్ ఉద్యోగుల భద్రత అగమ్య గోచరంగా మారిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం చెప్పె మాటలు, ప్రకటనలు ఆచరణకు నోచుకోవటం లేదని అన్నారు. ఇటీవల కురిసిన అకాల వర్షాల వలన పంటలు దెబ్బతిని తీవ్రంగా నష్టపోయిన రైతాంగాన్ని అన్నివిధాలా ఆదుకుంటామని కల్లబొల్లి కబుర్లతో నిర్లక్ష్య దోరణిని ప్రదర్శిస్తున్నారని అన్నారు. ఇప్పటికైన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన పెట్రో ధరలను ఉపసంహరించి, కమర్షియల్, ఇంటి వంట గ్యాస్ ధరలు పాత ధరలకే సరఫరా చేయాలని, అమెరికా ఒత్తిళ్ళకు తలోగ్గకుండ ఆయిల్ చమురు సంక్షోభ నివారణకు ఇరాన్, రష్యా ల నుండి కొనుగోలు చేయాలని, తడిసిన పొద్దుతిరుగుడు, వడ్లు, మొక్కజొన్నల ధాన్యాన్ని ఎలాంటి తరుగు లేకుండా, కనీస మద్దతు ధరతో కొనుగోలు చేయాలని, పంటలు దెబ్బతిని, అప్పులపాలై ఆత్మహత్యలకు పాల్పడిన రైతుల కుటుంబాలకు తగిన ఎక్స్ గ్రేషియా ప్రకటించి, అన్నివిధాలా ఆదుకోవాలని ఈ సందర్భంగా షేక్ షావలి, పెర్క సునీత డిమాండ్ చేశారు.

## గాంధీభవన్ లో జరిగిన మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ సమావేశం లో పాల్గొన్న టిపిసిసి ఉపాధ్యక్షుడు కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్




**కూకట్పల్లి సామాజిక తెలంగాణ** గాంధీ భవన్ ప్రాంగణంలో ఉన్నటువంటి ఇందిరా భవన్ లో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తెలంగాణ ఏఐసిసి ఇన్చార్జ్ మీనాక్షి నటరాజ్ , ఏఐసీసీ సెక్రెటరీ సచిన్ సావంత్ ఆధ్వర్యంలో జరిగిన మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గశీ సమావేశంలో కార్యక్రమంలో బండి రమేష్ పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏఐసిసి ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ మాట్లాడుతూ పార్లమెంటు పరిధిలోని అసెంబ్లి నియోజకవర్గాల్లో బూత్ లెవెల్ ఏజెంట్లను మరియు అన్ని డివిజన్లకు అధ్యక్షులను మరియు ఇతర అనుబంధ సంఘాల కమిటీలను త్వరితగతిన ఏర్పాటు చేసి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సమావేశాన్ని ఉద్దేశించి మీనాక్షి నటరాజన్ తెలియజేశారు. పిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో గ్రామస్థాయి నుండి సంస్థగతంగా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తీసుకోవలసిన సలహాలు సూచనలను సమావేశంలో వివరించారు. కూకట్పల్లి నియోజకవర్గ ఇంచార్జ్ బండి రమేష్ మాట్లాడుతూ మల్కాజ్గిరి పార్లమెంట్ పరిధిలో కూకట్పల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో బి ఎల్ ఎ ల నియామకాలపై నిర్వహించిన సమావేశాలపై పిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్ మరియు ఏఐసిసి ఇన్చార్జ్ మీనాక్షి నటరాజ్ పూర్తి స్థాయి నివేదికను అందించి పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలను అంద చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, పార్లమెంట్ కోఆర్డినేటర్లు, జిల్లా అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జిలు తదితరులు పాల్గొన్నారు.

## కర్రోళ్ల భాస్కర్ కు సామాజిక సేవ రంగంలో డాక్టరేట్



**గోపాల్ పేట్ సామాజిక తెలంగాణ మే (30):** సామాజిక సేవారంగంలో సీడార్ బ్రూక్ యూనివర్సిటీ (యు.ఎస్.ఏ) గోపాల్ పేట్ మండల కేంద్రానికి చెందిన కర్రోళ్ల భాస్కర్ కు శనివారం ఢిల్లీలో డాక్టరేట్ ప్రధానం చేశారు. హైదరాబాద్ లో విద్యుత్ శాఖలో పనిచేస్తూ ఆయన కొన్ని సంవత్సరాలుగా సొంత గ్రామంలో ఎన్నో సామాజిక కార్యక్రమాలు చేస్తూ వస్తున్నారు. కరోనా సమయంలో ఎందరికో అండగా ఉంటూ.. పేదల ఆకలి తీర్చారు. గ్రామంలో విద్యాభివృద్ధి కోసం పాటు పడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పుస్తకాల పంపిణీ, క్రీడల్లో గ్రామీణ యువతను ప్రోత్సహిస్తూ..వారికి క్రీడా సామాగ్రి అందజేయడం, పేద ప్రజల కు వారికి ఏ ఆపద వచ్చిన తక్షణమే తమ వంతు సహాయ సహకారాలు అందిస్తూ.. ఆపద సమయంలో నేనున్నానంటూ ఆదుకుంటున్నారు. ఆయన చేస్తున్న అనేక సామాజిక సేవలను గుర్తించిన యూనివర్సిటీ డాక్టరేట్ ప్రధానం చేశారు. భాస్కర్ కు డాక్టరేట్ రావడం పట్ల గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.

## కీబోర్డు ప్రదర్శనలో గిన్నిస్ రికార్డు

### ప్రతిభ కనబరచిన చిందం స్వప్న, కేజియ, శీబా కరుణశ్రీ




**తుర్క యంజాల్/ఇబ్రహీంపట్నం /సామాజిక తెలంగాణ న్యూస్ /మే 30** ఇబ్రహీంపట్నం నియోజకవర్గం తుర్కయంజాలుకు చెందిన చిందం నరేష్ (వ్యాపారవేత్త)ఒకే కుటుంబానికి చెందిన చిందం స్వప్న, కేజియ, శీబా కరుణశ్రీ సంగీత రంగంలో అరుదైన ప్రతిభను చాటుతూ జీనియస్ వరల్డ్ రికార్డ్లో చోటు సంపాదించారు. హైదరాబాదులో నిర్వహించిన భారీ సంగీత ప్రదర్శన. దేశాలకు చెందిన సంగీత కళాకారులు 2000 మంది భాగస్వామ్యం కావడం ఈ బహుత్తర కార్యక్రమంలో ప్రపంచ రికార్డులో చోటు సంపాదించింది. వీరి ముగ్గురు ఈ సంగీత కార్యక్రమంలో ప్రతిభచాటగా ఇంటర్నేషనల్ మ్యూజిక్ స్కూల్ అధినేత అగస్టీన్ దండంగి చేతులు మీదుగా వరల్డ్ రికార్డ్ ప్రతిభాపత్రాన్ని అందుకున్నారు. గురువారం హైదరాబాద్ గచ్చిబౌలిలో జరిగిన కార్యక్రమంలో ఈ చిన్న వయసులోనే అద్భుత మైనటువంటి ప్రతిభతో సాగుతున్న మీరు ముగ్గురిని ఉపాధ్యాయులు గ్రామస్తులు నాయకులు ప్రేమ కురిపిస్తూ రాబోయే కాలంలో గొప్ప స్థాయిలో ఉండాలని ఆశీర్వదించారు .

## పేదల వైద్య ఖర్చులకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్ - మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి



**మక్తల్ మే 30 (సామాజిక తెలంగాణ)** తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం పేదల వైద్య ఖర్చులకు అండగా నిలుస్తామని రాష్ట్ర పశుసంవర్ధక పాడి పారిశ్రామికాభివృద్ధి మత్స్య, యువజన సర్వీసులు ఓ క్రీడల శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి అన్నారు వనపర్తి జిల్లా మక్తల్ నియోజకవర్గం ఆత్మకూర్ మండలం అరేపల్లి గ్రామానికి చెందిన శ్రీమతి ఎస్ శాంతమ్మ అనారోగ్యంతోహైదరాబాద్లోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు ఆమె వైద్య ఖర్చుల నిమిత్తం రూ.4 లక్షల రూపాయల ( సీఎంఆర్ఎఫ్ - ఎల్ఓసి ) ప్రపోజల్స్ను మంత్రి వాకిటి శ్రీహరి వారి కుటుంబ సభ్యులకు అందజేశారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సకాలంలో ఆర్థిక సహాయం అందిస్తున్నామన్నారు ఎవరూ వైద్య ఖర్చుల కారణంగా ఆస్పత్రి పాలవ్వకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు

## రామగుండంలో నూతన పదవుల నియమాకం

**-మాల సంఘం యూత్ వింగ్ ఉపాధ్యక్షులుగా షర్లు ఉదయ్ కుమార్ నియామకం**



**మే సామాజిక తెలంగాణ గోదావరిఖని న్యూస్** ఈరోజు స్థానిక చౌరస్తాలో మాల సంఘం ఆఫీసులో జరిగిన కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు మాలెం మధు, కార్పొరేషన్ అధ్యక్షులు సోగ్గాల వెంకన్న చేతులమీదుగా నియామక పత్రాలను అందజేయడం జరిగింది.సట్టు ఉదయ్ కుమార్ ను మాలసంఘం యూత్ వింగ్ ఉపాధ్యక్షులుగా నియమించడం జరిగింది. అంతేకాకుండా సొల్లు సాగర్ మరియు కోడి వికాస్ లను యూత్ వింగ్ జాయింట్ సెక్రటరీగా మరియు కనుమల సంపత్ గారిని మాల సంఘం ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు కొండ సురేష్, నందినరేష్ , నందినాగేష్, అందుగుల లింగయ్య నూకల మొండి, సంకే సదానందం నూశెట్టి యుగేందర్,దాసరి రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ లో సుదర్శన్ సేవలు అభినందనీయం





**మందమర్రి మే 30: (సామాజిక తెలంగాణ):** మందమర్రి లయన్స్ క్లబ్ లో లయన్స్ డిస్ట్రిక్ట్ చైర్మన్ సోతుకు సుదర్శన్ సేవలు అభినంద నీయమని ఆయన చేసిన సేవలు సమాజానికి స్ఫూర్తి దాయకమని ఇండియా లయన్స్ కౌన్సిల్ చైర్మన్ ఘట్టమనేని బాబురావు పేర్కొన్నారు.శనివారం కరీంనగర్ లో కుటుంబ సమేత పీ ఎస్ టి ఎస్ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించా రు. ఈ సందర్భంగా పాల్గొ న్న మందమర్రి లయన్స్ క్లబ్ వ్యవస్థాపకులు చాటర్ ప్రెసిడెంట్ పాస్ట్ ప్రెసిడెంట్ ప్రస్తుత డిస్ట్రిక్ట్ చైర్మన్ సోతుకు సుదర్శన్ రావు ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఘట్టమ నేని బాబురావు మాట్లా డుతూ లయన్స్ క్లబ్ లో నూతన సభ్యులు చేర్పిస్తు మందమర్రి క్లబ్ ను మరిం త ముందుకు తీసుకు వెళ్ళారని కొనియాడారు. గత 15 సంవత్సరాలుగా మందమర్రి లయన్స్ క్లబ్ లో వందలాది సేవా కార్య క్రమాలు చేసిన సుదర్శన్ మరింత ఎత్తుకు ఎదగా లని ఆకాంక్ష వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మందమర్రి లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ పూసాల వెంకటరత్నం, సోతుకు రత్నజానకి, పూసా ల సుజాత, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సొసైటీ డైరెక్టర్ గృహప్రవేశానికి మనీ యార్ పల్లి సర్పంచ్.



జహీరాబాద్ సామాజిక తెలంగాణ ప్రతినిధి మే 30.
జహీరాబాద్ నియోజకవర్గం కోహిర్ మండలం మనియార్పల్లి గ్రామంలో మాజీ సొసైటీ డైరెక్టర్ బాగయ్య గృహప్రవేశానికి మనీ యార్ పల్లి సర్పంచ్ బి. రాజ్ కుమార్ తమ సహచరులతో గృహప్రవేశానికి హాజరయ్యారు.

## సోత్కు సుదర్శన్ కు ఘన సన్మానం



కరీంనగర్ మే 30: సామాజిక తెలంగాణ:
పీఎస్టిఎస్ ఆత్మీయ సమ్మేళనం శనివారం కరీంనగర్లో నిర్వహించిన కార్యక్రమంలో మందమర్రి లయన్స్ క్లబ్ వ్యవస్థాపకులు,చాటర్ ప్రెసిడెంట్,పాస్ట్ ప్రెసిడెంట్, ప్రస్తుత డిస్ట్రిక్ట్ చైర్మన్ సోత్కు సుదర్శన్, లయన్స్ క్లబ్ తరపున పేద ప్రజలకు చేసిన సేవలకు,నూతన సభ్యులను చేర్పించుటకు కృషి చేసినందుకు మందమర్రి క్లబ్ ను మరింత ముందుకు తీసుకుపోతున్న సందర్భంగా సుదర్శన్ ను ఆల్ ఇండియా లయన్స్ క్లబ్ కౌన్సిల్ చైర్మన్ ఘట్టమనేని బాబురావు అభినందిస్తూ,శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా బాబురావు మాట్లాడుతూ, సుదర్శన్ గత 15 సంవత్సరాల నుంచి మందమర్రి లయన్స్ క్లబ్ లో వందలాది సేవా కార్యక్రమాలు నిర్వహించి, లయన్స్ క్లబ్ కు సేవలు అందించారని ఆయన సేవాలను అభినందించారు. ఈ కార్యక్రమంలో మందమర్రి లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ పూసాల వెంకటరత్నం,సోత్కు రత్నజానకి, పూసల సుజాత లు పాల్గొన్నారు .


## ఆది వరహాస్వామి దర్శనం చేసుకున్న డైరెక్టర్ ఆఫ్ మైన్ సేఫ్టీ (డి ఎం ఎస్) ఇనుముల సత్యనారాయణ దంపతులు



మే సామాజిక తెలంగాణ గోదావరిఖని న్యూస్
ఈరోజు ప్రముఖ పుణ్యక్షేత్రమైన కమాన్పూర్ లోని ఆది వరహాస్వామి దేవాలయంలో డైరెక్టర్ ఆఫ్ మైన్ సేఫ్టీ డి ఎం ఎస్ డాక్టర్ ఇనుముల సత్యనారాయణ దంపతులు మరియు ఆర్జీ 3 ప్రాంత జనరల్ మేనేజర్ మధుసూదన్ సింగరేణి బిసి ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు దిటి చంద్రమౌళి గారితో కలిసి స్వామివారి దర్శనం చేసుకుని ఆశీస్సులు పొందిన విశేషంగా భావిస్తున్నాం

## అంత్య క్రియలకు ఆర్థిక సహాయం అందజేసిన

**-కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రాంచంద్ర రెడ్డి**



సామాజిక తెలంగాణ దోమ మండలం మే30
దోమ మండల పరిధిలోని గుండాల్ గ్రామానికి చెందిన మాల చిన్న దస్తయ్య మరణించిన విషయం తెలుసుకున్న ఎఎంసి డైరెక్టర్ కుమారుడు పట్లోళ్ల రామ్ చంద్రరెడ్డి అంత్య క్రియలకు 5000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డికి చేరిన సిద్ధాపూర్ డంప్ యార్డ్ వ్యవహారం

**-సమస్య గురించి వివరించిన షాద్ నగర్ ఎమ్మెల్యే శంకర్**
**- ఏకో టౌన్ ఏర్పాటుకు వ్యతిరేకంగా టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కు వినతి**
**- తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మీనాక్షి -నటరాజన్ కు సమస్య వివరించిన ఎమ్మెల్యే శంకర్**



షాద్ నగర్ ( సామాజిక తెలంగాణ) మే 30:
షాద్ నగర్ నియోజకవర్గంలోని కొత్తూరు మండలం సిద్ధాపూర్ గ్రామంలో ఎకో టౌన్ ఏర్పాటు వ్యతిరేక అంశం వ్యవహారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి వెళ్ళింది. అంతేకాకుండా రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్, టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కు సైతం స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ వినతి పత్రాలను అందజేసినట్లు తెలిపారు. నియోజకవర్గం లోని సిద్ధాపూర్ ప్రాంతంలో డంప్ యార్డ్ ఏర్పాటు వ్యతిరేక అంశం విషయంలో స్థానిక ప్రజల మనోభావాలకు విరుద్ధంగా ఇక్కడ ఏర్పాటు చేయకూడదని వెంటనే ఈ భూముల్లో గతంలో ఇండస్ట్రియల్ పార్క్ కు కేటాయించిన విధంగా కొనసాగాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లినట్లు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తెలిపారు. ఇక్కడ ప్రజల అభిప్రాయాలను ముఖ్యమంత్రికి వివరించినట్లు తెలిపారు. తప్పకుండా ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకొని నియోజకవర్గానికి తగు న్యాయం చేస్తారని వీర్లపల్లి శంకర్ తెలిపారు. అదేవిధంగా ఈ అంశంపై ఆదివారం టిపిసిస్ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, అదేవిధంగా రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ లకు ఎమ్మెల్యే శంకర్ లిఖితపూర్వక వినతి పత్రాలను సమర్పించారు. ఎట్టి పరిస్థితుల్లో దంపు యార్డ్ ఏర్పాటు చేయకూడదని వెంటనే దీనిపై చర్యలు తీసుకునేలా ప్రభుత్వ ప్రకటన జారీ కావాలని వారిని కోరినట్లు తెలిపారు. ప్రజల మనోభావాలకు విరుద్ధంగా వెళ్లకుండా వారి అభిప్రాయాలను గౌరవించాల్సిన అవసరం ఉంటుందని కచ్చితంగా ఇది జరగాలని వారిపై ఒత్తిడి తెచ్చినట్టు ఎమ్మెల్యే శంకర్ తెలిపారు. దీనిపై రాష్ట్ర పార్టీ వ్యవహారాలు ఇంచార్జ్ మీనాక్షి నటరాజ్యం సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఏంశం తమ దృష్టికి కూడా వచ్చిందని తెలిపినట్లు ఆయన పేర్కొన్నారు. తప్పకుండా సానుకూలంగా ప్రభుత్వ స్పందిస్తుందని ఎమ్మెల్యే వీళ్ళపల్లి శంకర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఎట్టి పరిస్థితుల్లో ఎకో టౌన్ ఏర్పాటు జరగకుండా పూర్తిస్థాయిలో కృషి చేస్తానని ఎమ్మెల్యే శంకర్ తెలిపారు..


# క్యాన్సర్ అవగాహన మరియు స్క్రీనింగ్ ఆరోగ్య కార్యక్రమం విజయవంతం




కూకట్పల్లి సామాజిక తెలంగాణ.
బాచుపల్లి పరిధిలోని కౌసల్య కాలనీ నివాసితుల ఆరోగ్య సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని క్యాన్సర్ అవగాహన మరియు స్క్రీనింగ్ ఆరోగ్య కార్యక్రమంలి విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని లినిజాంపేట్ సర్కిల్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ రెడ్డి గారు మాట్లాడుతూ, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులను ముందస్తుగా గుర్తిస్తే పూర్తిగా నియంత్రించవచ్చని తెలిపారు. ప్రజలు నిర్లక్ష్యం చేయకుండా క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని, ఆరోగ్యమే ప్రతి కుటుంబానికి మూలధనమని పేర్కొన్నారు. ఇటువంటి అవగాహన మరియు స్క్రీనింగ్ కార్యక్రమాలు ప్రతి కాలనీలో నిర్వహించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు తాతి రెడ్డి, కె. ఇందిర, చంద్రమౌళి, వి. సత్య, ఖజఔూ అధ్యక్షులు వి. రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ 17వ వార్డు అధ్యక్షులు తిరుపతి రెడ్డి, ఉపాధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కె. రామాంజనేయులు (అంజి బాబు) పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కాలనీ ప్రజలకు క్యాన్సర్పై అవగాహన కల్పించడం, ముందస్తు స్క్రీనింగ్ ద్వారా ఆరోగ్య రక్షణను ప్రోత్సహించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమానికి సేవలందించిన వైద్య బృందానికి, హాజరైన అతిథులకు మరియు పాల్గొన్న ప్రతి నివాసితుడికి నిర్వాహకులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు .
ఆరోగ్యమే మహాభాగ్యం -- ముందస్తు గుర్తింపే రక్షణ .

# షెడ్యూల్ తెగల జాతీయ కమిషన్ నుండి కలెక్టర్కు నోటీసు. ఏజెన్సీలో గ్రామ సభ తీర్మానం లేకుండా మద్యం అమ్మకాలు

**-అసలు లిక్కర్ దాదా శంకర్ అనే వాడు ఎవరు లిక్కర్ షాపులకు అతనికి సంబంధం ఏంటి**
**-ఎన్నో సంవత్సరాలుగా సిండికేట్గా ఏర్పడి గిరిజన ప్రజలను సామాన్య ప్రజలను దోచుకుంటున్నారు**
**-సిండికేట్ మాఫియాతో గిరిజన ప్రజలను దోచుకుంటున్న సిండికేట్ మాఫియా**
**-టెండర్లు ఎవరికి వచ్చిన చెప్పే పేరు మాత్రం సిండికేట్ మాఫియా శంకర్ అనే వ్యక్తి**
**-నిద్రమత్తుల అధికార యంత్రాంగం**
**-అధికార యంత్రాంగం మేలుకొల్పేది ఎవరు చర్యలు ఎప్పుడు**
**-ఏజెన్సీ చట్టాలను తూట్లు పొడుస్తూలిగిరిజన ప్రజలను దోచుకుంటున్నాను**
**-చట్టాలను ఉల్లంఘించే వాళ్ళపై చర్యలు తీసుకోండి అధికారులైన వ్యాపారులైన వాళ్లపై**


NATIONAL COMMISSION FOR SCHEDULED TRIBES
NOTICE
Date: 17/05/2026
The Collector & District Magistrate,
District- Khammam,
Khammam, (Telangana)-507318








ఏన్కూర్ (ఖమ్మం ప్రతినిధిబ్యూరో) మే 31 (సామాజిక తెలంగాణ న్యూస్) :
ఏన్కూర్ మండలంలో గ్రామసభ ఆమోదం లేకుండా అక్రమ మద్యం వ్యాపారం పై విచారణ కొరకు షెడ్యూల్ తెగల జాతీయ కమిషన్ నుండి ఖమ్మం జిల్లా కలెక్టర్కు నోటీసు పంపడం జరిగింది భారత ప్రభుత్వం గిరిజన ప్రాంతాల అభివృద్ధిని దృష్టిలో పెట్టు కొని గిరిజన ప్రాంతాలలో పంచాయతీ రాజ్ వ్యవస్థ ను పటిష్టం చేయుటకు అధికార వికేంద్రికరణ కొరకు 73 వ రాజ్యాంగ సవరణ చేసి షెడ్యూల్డ్ ఏరియా కు పంచాయతీ విస్తరణ చట్టాన్ని తెచ్చారు. అదే పిసా చట్టం 1996, ఈ చట్టం ప్రకారం గిరిజన ప్రాంతాలలో ఎలాంటి అభివృద్ధి పనులు చేయాలన్న, మద్యం దుకాణాలు నడపాలన్న ముందస్తు గ్రామ సభ తీర్మానం తప్పనిసరి. ఏన్కూర్ మండలం లో రాజలింగాలలో ఒక మద్యం దుకాణం మరియు ఏన్కూర్ లో రెండు మద్యం దుకాణాలు మొత్తం మూడు మద్యం దుకానాలని ప్రభుత్వం నడిపిస్తున్నది. ఏన్కూర్ మండలం 5వ షెడ్యూల్డ్ ప్రాంతం లో ఉన్నది. కావున ఈ ప్రాంతం లో మద్యం దుకాణాలు నడపాలంటే పిసా చట్టం ప్రకారం ముందస్తు గ్రామ సభ ఆమోదం పొందాలి. మండల అభివృద్ధి కార్యాలయం ద్వారా గ్రామ పంచాయతీ లను గ్రామ సభ ఆమోద ధ్రువీకారణ పత్రం ఆర్ టి ఐ ద్వారా అడిగితె ఇవ్వలేదు. అంటే గ్రామ సభ తీర్మానం లేకుండానే మద్యం దుకాణాలు అక్రమంగా నడుపుతున్నారు. ఇక్కడ పిసా చట్టం కేంద్ర ప్రభుత్వం ఇచ్చింది, జీ. ఓ. యం స్. నంబర్. 10, ఇది రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చింది. ప్రభుత్వ అధికారులే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన చట్టాలను ఉల్లంగిస్తున్నారు. ఇక్కడ భారత రాజ్యాంగాన్నే . .ఉల్లంగించబడింది. దీనిపై 30-03-2026 న ఖమ్మం జిల్లా కలెక్టర్ గారిని సమాచారం కోరగా, సంబంధిత అధికారులకు విచారణ నిమిత్తం ఆదేశించారు. ఇప్పటికి 35 రోజులు దాటినది తదుపరి చర్యలు కొనసాగుతాయి. ఏనుకూరులో పిశాచట్టాన్నీ ఉల్లంఘించి నుంచి గ్రామసభ తీర్మానాలలో గిరిజన ప్రజల మరియు సభ్యుల తీర్మానం లేకుండా మద్యం దుకాణాలులో మద్యం విక్రయాలు చేయడం నేరము దీనిపై అధికారులు వెంటనే విచారణ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

# కాటారంలో రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు

కాటారం/సామాజిక తెలంగాణ న్యూస్/మే 30

కాటారం మండల కేంద్రంలో గారె పల్లి చౌరస్తా వద్ద ఏర్పాటుచేసిన తెలంగాణ రాష్ట్ర ఐటీ మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు 57వ జన్మదిన వేడుకలను కాటారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాటారం హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మంత్రి శ్రీధర్ బాబు ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ప్రార్థించారు. అనంతరం పార్టీ నాయకులు కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే పేద ప్రజలకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేసి సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మంత్రి శ్రీధర్ బాబు ప్రజలకు అందిస్తున్న సేవలను కొనియాడుతూ ఆయన నాయకత్వంలో రాష్ట్రం మరింత అభివృద్ధి



సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి ఏఎంసీ చైర్మన్ పంతకాని తిరుమల జిల్లా అధికార ప్రతినిధి పంతకాని సమ్మయ్య మంథని డివిజన్ అధ్యక్షులు చీమల సందీప్ సర్పంచ్ల ఫోరం మండల్ అధ్యక్షులు అజ్మీర కిషన్ నాయక్ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు గద్దె సమ్మిరెడ్డి మాజీ జెడ్పిటిసి ఆంగోస్ సుగుణ మాజీ ఉపసర్పంచ్ కొండ గొర్ల బానయ్య ఎంపీటీసీ జాడి మహేశ్వరి కాంగ్రెస్ నాయకులు గంట దేవదాస్ కడారి విక్రమ్ పసుల మొగిలి కొండ గొర్ల రామ్ నారాయణ బీరెల్లి మహేష్ గజ్జల రాజేందర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోళ్లను వేగవంతంగా పూర్తి చేయాలి

**-రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలి**

**- వారం రోజుల్లో కొనుగోళ్ల ప్రక్రియ పూర్తి చేయాలి: మంత్రి దామోదర రాజనర్సింహ**

సామాజిక తెలంగాణ ప్రతి నిధి

జిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేసి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలని రాష్ట్ర మంత్రి దామోదర రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. అధికారులందరూ సమన్వయంతో పనిచేసి వారం రోజుల్లో కొనుగోళ్ల ప్రక్రియను పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. శనివారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌తో కలిసి రెవెన్యూ డివిజనల్ అధికారులు, సివిల్ సప్లైస్ అధికారులతో మంత్రి ధాన్యం కొనుగోలు పురోగతి పై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లాలో మొత్తం ఎంత మేర ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చింది, ఇప్పటివరకు ఎంత ధాన్యం కొనుగోలు చేశారు, ఎంత మేర రైస్ మిల్లులకు తరలించారు, రైతుల ఖాతాల్లో కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన చెల్లింపులు సకాలంలో జమ అవుతున్నాయా అనే అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే ధాన్యం రవాణాకు అవసరమైన వాహనాల లభ్యత, రవాణా ప్రక్రియలో ఎదురవుతున్న సమస్యలపై ఆరా తీశారు. అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం తడవకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించేలా చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా అధికారులు అన్ని విధాల సహకరించాలని తెలిపారు. ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చివరి ధాన్యం గింజ వరకు కొనుగోలు చేస్తామని మంత్రి పేర్కొన్నారు . సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు సంగీత, పాండు, సబ్ కలెక్టర్ ఉమాహారతి, రెవెన్యూ డివిజనల్ అధికారులు, సివిల్ సప్లైస్ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు .

# ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవ అవగాహన ర్యాలీ

**-పొగాకు ఉత్పత్తిలైన సిగరెట్,బీడీ,తంబాకు,గుట్కా, ఉత్పత్తులను వినియోగించడం ద్వారా నోరు,గొంతు, ఊపిరితిత్తులు,ఆహార నాళం,అవయవాలకు క్యాన్సర్ సోకుతుంది.**

**-18 సంవత్సరాల లోపువారికి పొగాకు ఉత్పత్తుల అమ్మకూడదు.**

**-జిల్లా ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ.**




(కరీంనగర్ జిల్లా బ్యూరో/సామజిక తెలంగాణ పత్రిక ప్రతినిధి)మే-30

పొగాకు దూరంగా ఉండండి,ఆరోగ్యాన్ని, ఆర్థిక భద్రతను కాపాడుకోండి అని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ తెలిపారు. 31వ తారీకు ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారము నాడు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ కరీంనగర్ కార్యాలయం ఆవరణంలో డిఎంహెచ్ఓ ఆధ్వర్యంలో వైద్య మరియు ఆరోగ్య సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. తదనంతరం ప్రపంచ వ్యతిరేక దినోత్సవ అవగాహన ర్యాలీని జెండా ఊపి జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ ప్రారంభించారు. ఈ సందర్భంగా డి ఎం హెచ్ ఓ డాక్టర్ వెంకటరమణ మాట్లాడుతూ పొగాకు ఉత్పత్తిలైన సిగరెట్ ,బీడీ, తంబాకు, గుట్కాకైనీ, జర్ద తదితర ఉత్పత్తులను వినియోగించడం ద్వారా నోరు, గొంతు ,ఊపిరితిత్తులు ,ఆహార నాళం తదితర అవయవాలకు క్యాన్సర్ సోకుతుందని, గుండెపోటు, అధిక రక్తపోటు, పక్షవాతము, మధుమేహము తదితర అనారోగ్య సమస్యలకు గురవుతారు. చిన్న వయసులో సరదాగా మొదలవుతున్న అలవాటు క్రమంగా వ్యసనంగా మారుతుంది. యువత భవితను దహించి వేస్తుంది. దానివల్ల మానసిక శారీర ఆరోగ్య సమస్యలను వారిని చుట్టముడుతున్నాయి. కావున వైద్య సిబ్బంది ముఖ్యంగా పాఠశాలల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలియజేశారు. పొగాకు మరియు ఇతర ఉత్పత్తుల చట్టం 2003 ప్రకారం 18 సంవత్సరాల లోపువారికి పొగాకు ఉత్పత్తుల అమ్మకూడదని ,విద్యాసంస్థల 100 గజాల పరిధిలో పొగాకు ఉత్పత్తులు అమ్మకూడదని, బహిరంగ ప్రదేశాలైన బస్టాండు, వ్యాపార సముదాయాలు, సినిమా థియేటర్లు వంటి బహిరంగ ప్రదేశాల్లో ధూమపానము చేయరాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విప్లవ శ్రీ ఎన్సిడి ప్రోగ్రాం ఆఫీసర్,డాక్టర్ సుధా అడిషనల్ డి ఎం అండ్ హెచ్ ఓ,డాక్టర్ ఉమాశ్రీ పిఓడిటిటి,డాక్టర్ రవీందర్ రెడ్డి డిటీసీఓ,డాక్టర్ సన,డాక్టర్ సాజిద డిఐఓ,శ్రీనివాస్ డెమో, రాజగోపాల్ ఏవో కైక హెల్త్ ఎడ్యుకేటర్, పోచయ్య ఎన్ సీడి కో ఆర్డినేటర్, స్వామి డిపిఎం, కార్యాలయ సిబ్బంది మరియు ఇతర వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# సోమవారం ప్రజావాణి రద్దు

**-మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



మంచిర్యాల మే 30, (సామాజిక తెలంగాణ):

ఉమ్మడి జిల్లాలోని ఆసిఫాబాద్ జిల్లాలో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో జూన్ 1వ తేదీన సోమవారం ప్రజావాణి రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ప్రకటనలో తెలిపారు. ప్రజలు, దరఖాస్తు దారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని తెలిపారు .

# పిల్లల ఎదుగుదలలో తల్లిదండ్రుల పాత్ర కీలకం

**- కౌన్సిలర్ పాపిశెట్టి రాము**




ఆమనగల్లు, మే 30 సామాజిక తెలంగాణ)

పిల్లల ఎదుగుదలలో తల్లిదండ్రుల పాత్ర అత్యంత కీలకమైనదని ప్రముఖ సంఘ సేవకులు, 5వ వార్డు కౌన్సిలర్ పాపిశెట్టి రాము అన్నారు. ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శనివారం పట్టణ కేంద్రంలోని 6వ అంగన్వాడీల కేంద్రంలో పిల్లల ఎదుగుదల, అభివృద్ధిలో తల్లిదండ్రుల భాగస్వామ్యం అనే అంశంపై తల్లిదండ్రులతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కౌన్సిలర్లు పాపిశెట్టి రాము, అనూష శ్రీశైలం హాజరై అంగన్వాడీ విద్యార్థులకు యూనిఫాం, సర్టిఫికెట్స్ అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. చిన్నారుల విద్యాభివృద్ధికి అంగన్వాడీ కేంద్రాలు కీలకమన్నారు. రెండున్నర ఏళ్ల పిల్లలను నర్సరీలో, మూడేళ్ల వారిని ఎల్.కె.జీ నాలుగేళ్ల వారిని యూకేజీలో చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. అంగన్వాడీల బలోపేతానికి టీచర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజా ప్రతినిధులు ముందుకు రావాలన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు సంధ్య, విమల, రాజ్యలక్ష్మీ, సునీత, లక్ష్మమ్మ మరియు గర్భిణీలు, బాలింతలు, తల్లులు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు .

# పనులను పారదర్శకంగా చేపట్టాలి

**- ఉపసర్పంచ్ విజయ్ రాథోడ్**



అమనగల్లు, మే 30 సామాజిక తెలంగాణ)

అమనగల్లు మండలం మేడిగడ్డ తాండ పంచాయతీ పరిధిలో గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులను శనివారం ఉపసర్పంచ్ విజయ్ రాథోడ్, ఎ.పీ.ఎమ్ మాధవరెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామ పరిధిలో చేపట్టనున్న ఉపాధి హామీ పనులను పరిశీలించి ఉపాధి కూలీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను కూలీలు సభ్యులను చేసుకోవాలని సూచించారు. ఉపాధిహామీ పనులకు కూలీలు ఎక్కువ సంఖ్యలో వచ్చేలా చూడాలని తెలిపారు. వేసవి కాలం అధిక ఉష్ణోగ్రతల నేపథ్యంలో ఉపాధి కూలీలు తప్పనిసరిగా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎండలో పనిచేసే సమయంలో తరచూ నీరు తాగడం, తలపై గుడ్డ లేదా టోపీ ధరించడం, మధ్య మధ్యలో విశ్రాంతి తీసుకోవడం, అవసరమైనప్పుడు ఓఆర్ఎస్ ద్రావణం తీసుకోవడం ద్వారా నీరసం, అలసట వంటి సమస్యలను నివారించవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ రవీందర్ మరియు గ్రామస్థులు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు .

# శీర్షిక :- పసి మొగ్గల ఆకలి

**జోగులాంబ గద్వాల జిల్లా ( సామాజిక తెలంగాణ దినపత్రిక ) మే 30 :**

పసి మొగ్గలు విప్పకమునుపే..!
రవి ధరణిపై ఉదయించక మునుపే..!!
సద్ది బువ్వన్ని భుజాన వేసుకుని...!!
మా దొర కూలి జెప్తే..!!
బేరబెరమని నడుచుకుంటూ...!!పసి మొగ్గలు,మాయమ్మ,
మాయవ్వ,...!!
అవని వీపు మీద నడుస్తూ..!!ఆకలికి దగ్గరగా జేసేకొద్దీ...!!
నా కండ్లు చందమామల వెలుతుర్నిచ్చేవి..!!
నా కాళ్ళకి చెప్పులు లేకపోతే...!!
ముండ్లే గుచ్చుతాయని..!!!మాయమ్మ తన నీడలోనే..!!నాకు దానంగా
పంపేది...!!!
గాక్షణం నా కండ్లతో నేర్రలు బారిన నా తల్లి మట్టి పగుళ్లను చూశా..!!
మా అమ్మ హరి పాదాలు..!!ఎండకి మట్టి పగుళ్ల విచ్చుకున్న
దృశ్యాన్ని...!!
ఆకాశంలోని మేఘాలు చూసి..!!
తన మట్టినేర్రలకి వర్షాన్ని కురిపిస్తే...!!
భూతల్లి పాదాలు చల్లబడ్డ...!!విషయం నాకింకా గుర్తు...!!
కూలి పని ముగిశాక..!!మాయమ్మ తన చీరను గోసి కట్టి
నెత్తిమీద..చుట్టకుదురు..!!
కుదురుపై కందికోయల మోపు మోస్తుంటే..!!
నాకు నా కుటుంబ భారాన్ని తన నెత్తి పైన మోసిన బరువు..!!
ఆ బరువు నాకింకా గుర్తు...!!!
పసి మొగ్గల మొహం...
ఎండకి నీరులా పారి...!!
ఆఖరికి ఉప్పుయ్యేది..!!
పసి మొగ్గల అంగీ,నిక్కర్లు..!!ఎండకు తాళలేక నీరు ఆవిరై..!!నా వీపు
మీదనున్న..!!
అంగి భారతదేశమంతా పటమయింది..!!
ఎండలో పని చేస్తుంటే...!!
నా నిక్కర జారి జారి...!!
నా చెయ్యి పైకి లాగేకొద్ది..!!
నిక్కర ఎర్రగా మారి...!!
భూదేవి మట్టిని ముద్దాడేది..!!
మా అమ్మ నడక ఆకలి తీర్చే పనిముట్లు..!!
మా నాయన నడక బాధ్యత తీర్చే సాధనాలు..!!!
నా కడుపులో ముద్దదిగాలన్న..!!
మా దొర చెప్పిన పని చేయక తప్పదని..
కంది కొయ్యకి నా బాధను వెలిబుచ్చా..!!
ఆ క్షణం కందికొయ్య నా ప్రాణం కన్నా...!!
నీ ఆకలి గొప్పది..!!
నీ పానం పదిమందికి
ఉపయోగం..!!
నా పసితనంలో..!!
మా అమ్మ కష్టాన్ని కండ్లరా
చూసిన...!!
ఎర్రని ఎరుపెక్కి రావినదిలా పారే...!!
దాహమే ఎన్నోసార్లు ఆకలి తీర్చే..!!
సాధనాలైన క్షణం నాకింకా గుర్తు..!!



అనిల్ కుమార్
ఎం ఏ.తెలుగు
పాలమూరు యూనివర్సిటీ

# జిల్లా స్థాయిలోనే 90 శాతం వైద్య సేవలు అందించాలి

**-14-15 ఏళ్ల బాలికలందరికీ హెచ్‌పీవీ వ్యాక్సిన్ అందేలా చర్యలు తీసుకోవాలి**
**-కంకోల్, సింగితం పీహెచ్‌సీలు, సంగారెడ్డి నర్సింగ్ కళాశాలను ప్రారంభానికి సిద్ధం చేయాలి.**
**-రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ**





**సామాజిక తెలంగాణ ప్రతినిధి**

జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రజలకు 90 శాతం వైద్య సేవలు అందేలా చర్యలు చేపట్టాలని, అత్యవసర పరిస్థితులు మినహా రోగులను ఇతర ప్రాంతాలకు రిఫర్ చేసే పరిస్థితి రాకుండా వైద్య సేవలను మరింత బలోపేతం చేయాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌తో కలిసి వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో మంత్రి . జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుతున్న వైద్య సేవలు, ఓపీ, ఐపీ, ప్రసవాలు, వివిధ విభాగాల సేవలు, మేజర్ శస్త్రచికిత్సలు, అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాలు, అవసరమైన వసతులు, డిజిటల్ హెల్త్ కార్డు పురోగతి తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, "ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని,ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో మరింత విశ్వాసం పెరిగేలా వైద్య సేవల నాణ్యతను, సౌకర్యాలను నిరంతరం మెరుగుపరచాలని అన్నారు. ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలను సమర్థవంతంగా వినియోగించి, ప్రతి రోగికి సకాలంలో మెరుగైన చికిత్స అందించడం వైద్య సిబ్బంది బాధ్యత" అని పేర్కొన్నారు. జిల్లాలో 14 నుంచి 15 సంవత్సరాల వయస్సు గల బాలికలందరికీ హెచ్‌పీవీ (HPV) వ్యాక్సిన్ తప్పనిసరిగా అందేలా చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. జిల్లా విద్యాశాఖ అధికారి, సంక్షేమ అధికారి, మహిళా సంఘాల ప్రతినిధులు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది సమన్వయంతో అర్హులైన ప్రతి బాలికకు వ్యాక్సిన్ అందేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు .
కంకోల్, సింగితం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల భవనాలు, సంగారెడ్డి నర్సింగ్ కళాశాల నిర్మాణ పనులు పూర్తయిన నేపథ్యంలో వాటిని ప్రారంభానికి సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు .ఈ సందర్భంగా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి (జీజీహెచ్) సూపరింటెండెంట్ డా. అనిల్ కుమార్ ఆసుపత్రిలో అదనంగా మరో సీటీ స్కానర్ అవసరమని మంత్రికి వివరించగా, వెంటనే మంజూరు కోసం ప్రతిపాదనలు పంపాలని మంత్రి సూచించారు. అలాగే జిల్లాలో ప్రస్తుతం తొమ్మిది ఆర్‌బీఎస్‌కే (RBSK) బృందాలు మాత్రమే ఉన్నాయని, మరో మూడు బృందాలు అవసరమని కోరగా, అందుకు సంబంధించిన ప్రతిపాదనలు . సమర్పించాలని . ఆదేశించారు .వైద్య ఆరోగ్య శాఖకు చెందిన అన్ని విభాగాల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని మంత్రి సూచించారు.ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు సంగీత, పాండు, జీజీహెచ్ సూపరింటెండెంట్ డా. అనిల్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి , ఏరియా ఆసుపత్రుల వైద్యులు, వివిధ కార్యక్రమాల అధికారులు, సంబంధిత విభాగాల వైద్యులు తదితరులు పాల్గొన్నారు .

# ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో వరి ధాన్యం సేకరణ పై సమీక్ష సమావేశం

**మక్తల్ మే 30 (సామాజిక తెలంగాణ)**




ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా కలెక్టరేట్ ఆఫీసులో మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి వాకిటి శ్రీహరి జూపల్లి కృష్ణారావు ఎమ్మెల్యేలు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ధాన్యం కొనుగోలు సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించింది ఇది సాహసోపేత నిర్ణయం 75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించాము 8575 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశాము 13వేల లారీలను కొనుగోలు చేసిన ధాన్యాన్ని తరలించడానికి వినియోగించాము రాష్ట్రవ్యాప్తంగా రెండు లక్షల మంది స్టాఫ్ ధాన్యం సేకరణ పై నిరంతరం పనిచేశారు దాదాపు 30 కోట్ల గన్ని బ్యాగులను అందుబాటులో ఉంచి ధాన్యం సేకరించాము ఈ రెండేళ్లలో ధాన్యం సేకరించినందుకుగాను రైతులకు ప్రభుత్వం చెల్లించింది 98వేల 600 కోట్లు అంటే సంవత్సరానికి 49 వేల 300 కోట్లు ప్రతిపక్షాలు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని అడ్డుకోవలసిన బాధ్యత మనందరి పైన ఉంది ప్రభుత్వాన్ని అభాసుపాలు చేస్తున్న వారి పట్ల కఠినంగా వ్యవహరించాలి రైతులు పండించిన




ధాన్యాన్ని ఆఖరి గింజ వరకు కొంటాము విమర్శలు చేయడం విపక్షాలకు పరిపాటి అయింది పనిచేస్తున్న ప్రభుత్వం పై బురద జల్లడం ప్రతిపక్షాలకు అలవాటే ప్రతిపక్షాల విమర్శలను తిప్పికొట్టేలా రాష్ట్ర ప్రభుత్వం రైతుల నుండి ధాన్యం సేకరించిందన్న విషయం ప్రజలకు తెలిసేలా గ్రామాల్లో పోస్టర్లు అంటించాలని అధికారులకు సూచించారు ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లోకి డబ్బు జమ అయ్యింది ఈ ప్రభుత్వం రైతుల పక్షపాత ప్రభుత్వం ఇన్ని ఏండ్లు దగా పడ్డ పాలమూరు ప్రాంతం ఇప్పుడిప్పుడే కోలుకుంటోంది కేంద్రం వడ్లను 38 శాతం మాత్రమే కొనుగోలు చేయగా మిగిలినదంతా రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది దీంతో 16 వేల 479 కోట్లు రాష్ట్ర ప్రభుత్వంపై అదనంగా భారం పడిందని ఇ సందర్భంగా తెలిపారు

# ఘనంగా మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు





**(కరీంనగర్ జిల్లా బ్యూరో/సామాజిక తెలంగాణ పత్రిక)మే-30**

రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదినం సందర్భంగా సీనియర్ నాయకులు పోతారపు సురేందర్ ఆధ్వర్యంలో కరీంనగర్ బస్టాండ్ వద్ద వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కేక్ కట్ చేశారు. అనంతరం ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఇంకా ఉన్నత శిఖరాలకు ఎదగాలని,ఆ దేవుడు ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని తెలిపారు.ఈ వేడుకల్లో మానకొండూరు మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్,ఆల్ఫోర్స్ సంస్థల చైర్మన్ వుట్కూరి నరేందర్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు మరియు పార్టీ కార్యకర్తలు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ప్రపంచ రికార్డు గుర్తింపుతో పాటు అంబేద్కర్ ఎక్సలెన్సీ అవార్డు అందుకున్న బి.రాజ్‌కుమార్

**ఇబ్రహీంపట్నం, మే 30 (సామాజిక తెలంగాణ)**

సామాజిక సేవా, సాంస్కృతిక కార్యక్రమాల్లో విశిష్ట సేవలు అందిస్తున్న కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు బి.రాజ్‌కుమార్ అరుదైన గౌరవాన్ని అందుకున్నారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి వేడుకల సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయనకు "అంబేద్కర్ ఎక్సలెన్సీ అవార్డు--2026" ప్రదానం చేశారు. కళానిలయం సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో హైదరాబాద్ అబిడ్స్‌లోని తెలంగాణ సరస్వత పరిషత్‌లో నిర్వహించిన ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమంలో ఒకే వేదికపై 135 మంది కళాకారులు తమ ప్రతిభను ప్రదర్శించిన సందర్భంగా ఏర్పాటుచేసిన విశేష కార్యక్రమానికి రాజ్‌కుమార్ అందించిన సేవలను గుర్తిస్తూ గోల్డెన్ స్టార్ వరల్డ్ రికార్డ్స్ ఫోరం సర్టిఫికేట్‌ను అందజేసింది. ఈ సందర్భంగా రాష్ట్ర మాజీ స్పీకర్ మధుసూదనాచారి చేతుల మీదుగా ఆయన అవార్డును అందుకున్నారు. ఈ కార్యక్రమం ప్రపంచ రికార్డు స్థాయిలో గుర్తింపు



పొందినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా బి.రాజ్‌కుమార్ మాట్లాడుతూ... తనకు లభించిన ఈ గౌరవాలు సమాజ సేవకు మరింత ప్రేరణనిస్తాయని అన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాల సాధనకు కట్టుబడి పనిచేస్తూ సామాజిక అభివృద్ధికి తన వంతు కృషి కొనసాగిస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, సామాజికవేత్తలు, సాంస్కృతిక రంగ ప్రముఖులు పాల్గొని బి.రాజ్‌కుమార్‌ను . అభినందించారు. ఈ సందర్భంగా ఆయనకు జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలు అందజేసి ఘనంగా సత్కరించారు. కాగా, రాజ్‌కుమార్ కుమారుడు, ఎన్ఎస్‌యూఐ నాయకుడు బి.వినయ్ కుమార్ కూడా అంబేద్కర్ జయంతి వేడుకల సందర్భంగా ప్రదానం చేసిన "అంబేద్కర్ ఎక్సలెన్సీ అవార్డు--2026" అందుకోవడం విశేషం. తండ్రి, కుమారుడు ఒకే కార్యక్రమంలో ప్రతిష్టాత్మక అవార్డులు అందుకోవడంతో కుటుంబ సభ్యులు, మిత్రులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి అవార్డులు, ప్రశంస పత్రాలు మరిన్ని అందుకోవాలని పలువురు ఆకాంక్షించారు.

Printed published owned by P Venkataramana H No 150/2 Road no 4 Midhani colony injapur abdullapur met mandal Rangareddy dist TS 501510. printed At Kiran< printers H No 150/2 Road No 4 abdullapur met mandal Rangareddy dist Ts 501510.published from Podila Publications editor P Venkataramana RNi No Aptel/ 20011/39851 mobile no 9133399979/7330899979 email. Samajikanews10@gmail.com